17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,17 ఫిబ్రవరి 2024

పన్నులతో పీడిస్తున్న జగన్ ప్రభుత్వంపై 'యుద్ధానికి మేము సిద్ధమే' - ముత్తా శశిధర్

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలోజిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, దారపు సతీష్, షమీర్ ఆధ్వర్యంలో 33 వార్డ్ లచ్చిరాజు వారి వీధి ప్రాంతంలో శుక్రవారం పన్నులతో పీడిస్తున్న ఈ జగన్ ప్రభుత్వం పై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చెత్త మీద పన్ను వేయడానికి సిద్ధం, కరెంటు బిల్లుల చార్జీలను 9వ సారి పెంచడానికి సిద్ధం, వాహనాలమీద కళ్ళు పచ్చబడే రీతిలో పన్ను వేయడానికి సిద్ధం అని అంటూ రకరకాలుగా ప్రజల రక్తాన్ని పీల్చిపిప్పి చేసేందుకు మళ్ళీ ముందుకు వస్తున్నాడనీ జీవితాలు దుర్లభం చెసేసాడనీ, కాకినాడని విధ్వంశం చేయడానికి సిద్ధం అనీ అందుకే ఈ విధ్వంశాలన్నిటికీ చరమగీతం పాడటానికి మేము ప్రజలతో సిద్ధం అని అంటున్నామన్నారు. రానున్న రోజులలో జనసేన తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాకా ఈపనికిమాలిన చెత్తపన్నులని తీసి సరళీకృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అందుకు మేము సిద్ధం అని నినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు బాల సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, సుంకర సురేష్, బడగంటి సురేష్, పెద్దిరెడ్డి భాస్కర్, బస్వాది నాగబాబు, పాలిక శివ, పెద్దిరెడ్డి రాజేష్, దారపు శిరీష, బోడపాటి మరియా, సుజాత, హైమావతి, సోని ఫ్లోరెన్స్, దీప్తి, బట్టు లీల తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవాన్ని సూర్య జయంతి

కాకినాడ,మేజర్న్యూస్ప్రతినిధి : రథసప్తమి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి జయంతి. కనిపించే ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడు. ఆరోగ్య ప్రదాత. కాకినాడ భానుగుడి సూర్యనారాయణ మూర్తి, సర్పవరం శ్రీ భావన్నారాయణ స్వామి, అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి, గొల్లల మామిడాడ శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భానుగుడి ఆలయానికి భక్తుల రాక విపరీతంగా పెరిగింది. దాదాపు అర కిలోమీటర్ మేరక్యూలైన్‌లో భక్తులు వేచియున్నారు. ఆలయ చైర్మన్‌వాకాడ వీర వెంకట సత్యనారాయణ , ఈ ఓ వరిపల్లి శ్రీనివాస్ ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. భవన్నారాయణుని ఆలయం ఇసుక వేస్తే రాలని స్థాయిలో భక్తులువిచ్చేసారు. ఆలయ ఈఓజొన్నాడ బీమశంకరం,ఛైర్మన్‌పుల్లా నారాయణ రావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. సర్పవరం సిఐ యాతం రామకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో వ్రతాలు చేసుకునే భక్తుల సంఖ్య పెరిగింది...దేశంలోనే ఏకైక వైష్ణవ సాంప్రదాయ శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం కొలువుదీరిన గొల్లల మామిడాడ ఆలయంలో దర్శనం కోసం 3 గంటలు పైగా సమయం పట్టింది. 60 వేల మంది పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే డా సూర్యనారాయణరెడ్డిరథోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా రథోత్సవం ముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కాకినాడ రూరల్ సిఐ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెదపూడి ఎస్ఐ శోభన్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.

కిటకిటలాడిన ఆలయాలు .. ఉట్టిపడిన ఆధ్యాత్మిక శోభ



జిజిహెచ్‌లో అంకాలజీ సర్జరీ విభాగం ప్రారంభం

- ప్రతి బుధవారం శుక్రవారం అందుబాటులో అంకాలజీ సర్జరీ వైద్యులు
- సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారిపై సర్వత్రా హర్షం

కాకినాడ, మేజర్ న్యూస్ : అరుదైన రోగాలకు ఆధునిక వైద్యం అందించడానికి అద్భుతమైన వేదికగా కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి నిలుస్తుంది. జీజిహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎస్.లావణ్య కుమారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆసుపత్రిలో అనూహ్యమైన రీతిలో కొత్త వైద్య విభాగాలు ఇక్కడ ఆవిష్కృతం అవుతున్నాయి. వాటిలో భాగంగానే కార్ధియో తోరాసిస్, అంకాలజీ సర్జరీ విభాగాలు పేదలకు వైద్య సేవలు అందించేందుకు ప్రారంభం అయ్యాయి. అంతే కాకుండా కీలకమైన విభాగాలకు నిపుణులైన వైద్యులను సైతం నియామకం చేయించేందుకుగాను ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులపై రాజీలేని ఒత్తిడి తెచ్చిన ఘనత డాక్టర్ ఎస్.లావణ్య కుమారిదేనని పలువురు ఆసుపత్రి సిబ్బంది పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కాకినాడ జిజిహెచ్ లో ప్రథమంగా ఆంకాలజీ సర్జరీ విభాగాన్ని డాక్టర్ లావణ్య కుమారి ప్రారంభించారు. ఓపి విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులను ప్రారంభించి అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాకినాడ జిజిహెచ్ లో ఈ నూతన విభాగం ఆంకాలజీ సర్జరీ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ సమంత్ కుమార్ నేతృత్వంలో ప్రతి బుధవారం శుక్రవారం 5బి ఓపిలో అంకాలజీ సర్జరీ వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పటివరకు క్యాన్సర్ శస్త్రచికిత్య అవసరం ఉన్నవారు వైజాగ్ కేజిహెచ్, తిరుపతి రుయా ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేదని కానీ నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా కాకినాడ పరిసర ప్రాంత పేద రోగులకు ఈ విభాగం ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ పుష్కరరావు, ఆర్ఎంఓ డాక్టర్ అనిత, నర్సింగ్ సూపర్ ఇండెంట్ ఎన్ సంధ్యారాణి, ఆంకాలజీ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శారద తదితరులు ఉన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీలో చేరికలు

- 112 కుటుంబాలు చేరిక



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం పంచాయతీలో కన్నాయిగూడెం, చింతలగూడెం, వీరాపురం, గట్టుగూడెం, పిచ్చుకలపాడు గ్రామాల నుండి భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి మరియు వివిధ పార్టీల ను వీడి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై మరియు రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు పాలన కావాలని అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్, మండల అధ్యక్షులు పుట్టి రమేష్ అధ్యక్షతన, రంపచోడవరం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి సమక్షంలో 112 కుటుంబాలు భారీ ఎత్తున జాయిన్ అవ్వడం జరిగింది. పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంఛార్జి వంతల రాజేశ్వరి మాట్లాడుతూ ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చి గత నాలుగున్నర సంవత్సరాల నుండి మా గ్రామానికి ఏ అభివృద్ధి పనులు జరగకపోవడంతో నిరాశ చెంది తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్టి రమేష్‌బాబు, అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు జె.ఎస్.నగేష్, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొర్రా నరేష్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి యడవల్లి భాస్కరరావు, అరకు పార్లమెంట్ రైతు నాయకులు కానూరీ బుల్లయ్య, మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ చౌదరి, జనసేన నాయకులు గంగాధర్, సతీష్, వెంకటేష్, టీడీపీ మైనారిటీ నాయకులు ఎస్కె రసూల్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జగిరి రవితేజ, క్లస్టర్ ఇంచార్జి మాచినేని రాజేష్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, మండల తెలుగు యువత అధ్యక్షులు నలజాల మధు, ఎంపీటీసీ బాచినేని మల్లేశ్వరరావు చౌదరి, మండల ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్, తెలుగు యువత అధ్యక్షులు లంక హరిబాబు, చంద్ర రఘు, మండల బీసీ సెల్ నాయకులు సురేష్ గౌడ్, సున్నం వెంకటరమణ, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ గోడేటి రవి, మండల తెలుగు యువత అధ్యక్షులు నలజాల మధు, జయకృష్ణ, ఎస్సి సెల్ నాయకులు పసుపులేటి రాంబాబు, ముత్తయ్య, గుండి రాము, బాలకృష్ణ, రామకృష్ణ, బంగారం, దాడి ప్రవీణ్, నరసింహారావు, చలపతి, వెంకటకృష్ణ, అశోక్,దుర్గారావు, మారయ్య కృష్ణ, మారి మాడి నరసిహరావు, చందు,రామకృష్ణ,రవి,కనితి మధు, కమలాకర్, రమేష్,భద్ర,సీతారాం,కాంతారావు,శుక్రం,సక్రు కార్యకర్తలు పాల్గొన్నారు.

69వ బషీర్ బీబీ ఉర్స్ ఉత్సవాలు

యు.కొత్తపల్లి, మేజర్న్యూస్ : శుక్రవారం ఉదయం కొత్తపల్లి మండలం పొన్నాడ గ్రామంలో ఉన్న బషీర్ బీబీ బంగారు పాపమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కొత్తపల్లి ఎస్సై స్వామి నాయుడు, సిఏ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలు జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా డిఎస్పికే హనుమంతురావువిచ్చేసి ఉత్సవాలు పరిశీలించారు. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, చిన్నపిల్లలు తప్పుపోకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటామని డిఎస్పీ కే.హనుమంతరావు తెలిపారు. ఆయన వెంట బషీర్ బీబీకమిటీసభ్యులు,తోటి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు రావలసిన డిఎ బకాయిలు తదితరాలు వెంటనే విడుదల చేయాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జిల్లా ఎపిజెఎసి ఛైర్మన్ రామ్‌మోహన్‌రావు, కార్యదర్శి కృష్ణ
- ఎపిజెఎసి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ నిరసన ప్రదర్శన, ర్యాలీ
- పాల్గొన్న అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఎపి జెఎసి రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఎపి జెఎసి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ తాలూక ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో భారీ ఎత్తున అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పెంజనర్లు పాల్గొని నిరసన ప్రదర్శన మరియు ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిజెఎసి ఛైర్మన్ రామ్‌మోహన్‌రావు, కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన ఎస్.ఎల్., జిపిఎఫ్ లోన్స్, ఎపిజిఎల్ఐ, డిఎ బకాయిలు అన్నీ వెంటనే విడుదల చేయాలని మరియు 12 పిఆర్‌సి 30% ఐఆర్ వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఎపిఎన్జీవోల సంఘం ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు మాట్లాడుతూ ఎపిఎన్జీవోల విడతలవారీ నిరసన కార్యక్రమాలకు మంచి స్పందన వస్తోందని, దీన్ని పరిశీలించిన ప్రభుత్వ పెద్దలు వెంటనే డిమాండ్‌లను అంగీకరించాలని, అమలుపరచాలని, అమలు పరిచే దిశగా ప్రయత్నం చేయాలని మూర్తిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్జీవో ఆసోసియేషన్ జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, జిల్లా శాఖల నుండి ట్రెజరీ శాఖ సంఘం అధ్యక్షుడు పాము శ్రీనివాస్, జెడ్పీ సంఘం అధ్యక్షుడు ఆర్.వి.రమేష్, టీచర్ సంఘాల నాయకులు ఎస్.టి.యు. జిల్లా అధ్యక్షులు మోర్త శ్రీనివాస్, బి.మహేష్, యుటిఎఫ్ నుండి కె.నగేష్, గోవింద రాజులు, తానీషా, గిరిధర్ పిఆర్‌టియు నుండి ప్రతీప్, జిల్లా ఎపిఎన్జీవోల సంఘం ప్రతినిధులు, సహా అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరెల్ల చంద్రరావు, కే.వి.ఎన్.వి.ప్రసాద్, సంయుక్త కార్యదర్శి ఎన్.వీరబాబు, కాకినాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ స్టేట్ కౌన్సిలర్ షేక్ అజీజ్, సిపిఎస్ సంఘ అధ్యక్షుడు బాషా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పార్టీపై ప్రజలలో ఎర్పడిన ప్రజా వ్యతిరేకతతో

దొంగ ఓట్లుపై ఆధారపడుతున్న ద్వారంపూడి - కొండబాబు



కాకినాడ, మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తం అవుతున్న ప్రజా వ్యతిరేకతతో జగన్ రెడ్డి ప్రభుత్వం దొంగ ఓట్లపై ఆధారపడుతుందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు కొండబాబు ఆరోపించారు. కాకినాడ సిటీ నియోజవర్గం సంబంధించి ఓటర్ ముసాయిదా జాబితాలో చేర్చిన దొంగ ఓట్లపై వనమాడి కొండబాబు శుక్రవారం జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్‌కు ఆధారాలతో కూడుకున్న వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక విధ్వంసక పాలనపై ప్రజలలో ఏర్పడిన ప్రజా వ్యతిరేకతతో రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం దొంగ ఓట్లపై ఆధారపడుతుందని, దానిలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గం నందు ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి భారీగా దొంగ ఓట్లు చేర్పించి, టిడిపి సానుభూతిపరులు ఓట్లను తొలగించడం జరిగిందని, దొంగ ఓట్లు చేర్పులు, టిడిపి సానుభూతుపరుల ఓట్లు తొలగింపుపై గత ఆరు నెలలుగా పలుమార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఓటర్ జాబితాపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమని, ఓటమి భయంతో ఎమ్మెల్యే ద్వారంపూడి, అడిషనల్ కమిషనర్ నాగ నరసింహారావు కలిసి కాకినాడ నగరంలో దొంగ ఓట్లు భారీగా చేర్పించారని, జీరో డోర్ నెంబర్‌తో ఓట్లు నమోదు చేయడమే కాకుండా తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలగించారని, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓట్లును ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండే విధంగా కాకుండా అనేక పోలింగ్ స్టేషన్లోకి జంబ్లింగ్ చేసారని, ఎమ్మెల్యే కార్యాలయంలోనే నాగనరసింహారావు బిఎల్వోలతో సమావేశాలు నిర్వహించి బి.ఎల్.ఓ. లాగిన్ లో నమోదు చేసి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని, ఎమ్మెల్యేకు తొత్తులుగా వ్యవహరిస్తున్న అడిషనల్ కమిషనర్, టిపిఆర్‌వో లపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని నిక్షపక్తపాతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని కొండబాబు కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, గుమ్మల్ల వెంకటేశ్వరరావు, బొల్లోజి ఉమామహేశ్వరరావు, మూడే రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు సమన్వయకర్తగా డా.జి.శ్యామ్‌కుమార్

- అభినందించిన జెఎన్టీయుకె ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు

కాకినాడ, మేజర్ న్యూస్ : కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడా శాఖ ఆధ్వర్యంలో అస్సాంలోని గౌహతీలో ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు 4వ ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్‌లో భాగంగా నిర్వహించనున్న కబడ్డీ పోటీలకు సమన్వయకర్తగా యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్‌ను నియమిస్తూ న్యూఢిల్లీలోని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ గత సంవత్సరం ఢిల్లీలో జరిగిన 3వ ఖేలో ఇండియా గేమ్స్‌కు డా.జి.శ్యామ్‌కుమార్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించడం జరిగిందని, ఈ ఏడాది సౌత్‌జోన్ యూనివర్శిటీ కబడ్డీ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించడంతో ఆయన నిబద్ధతకు నిదర్శనంగా ఈ అవకాశం లభించిందన్నారు. ఖేలో ఇండియా సౌత్‌జోన్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించి యూనివర్శిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్‌లో భాగంగా నిర్వహించనున్న కబడ్డీ పోటీలకు సమన్వయకర్తగా నియమితులైన డా.జి.శ్యామ్‌కుమార్‌ను ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజుతోపాటు రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు అభినందించారు.

స్వీప్ నోడల్ అధికారులకి దిశా నిర్దేశం

- అర్హత కలిగిన ఓటరు ఓటు హక్కు వేసేలా చైతన్యం తీసుకుని రావాలి
- యువ ఓటర్ల నమోదుపై మరింత దృష్టి పెట్టాలి
- ఓటు హక్కు కలిగి వున్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి కే.మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో ఓటు హక్కు కలిగి వున్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ఓటరుగా నమోదు కావలసిన ఉన్న వారినీ గుర్తించి ఓటు హక్కును పొందేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం కోసం నిర్దుష్ట ప్రణాళిక లు సిద్ధం చేయాలనీ కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో స్వీప్ నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కె.మాధవీలత మాట్లాడుతూ, స్వీప్ క్రమబద్ధమైన ఓటర్లలో చైతన్యం మరియు ఎన్నికల్లో భాగస్వామ్య లక్ష్యంగా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలనీ ఆదేశించారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రామ్ ద్వారా ఓటర్ల వద్దకు చేరాల్సి ఉంటుందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత , రాజ్యాంగం కల్పించిన హక్కు వలన తప్పకుండా పోలింగ్ రోజున ఓటు హక్కు వేసేలా చైతన్యం తీసుకుని రావడం చాలా ముఖ్యం అన్నారు. ఓటరు యొక్క అక్షరాస్యతను ప్రోత్సహించడం కోసం భారత ఎన్నికల సంఘం యొక్క ప్రధాన కార్యక్రమం అని పేర్కొన్నారు. ఆమేరకు తూర్పు గోదావరి జిల్లా లో ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. అర్హత కలిగిన పౌరులను ఓటర్లుగా నమోదు చేయడంలో ఉన్న అంతరాలను అధిగమించడం కోసం నిర్దుష్ట ప్రణాళిక తప్పనిసరి అన్నారు. స్వీప్ కార్యకలాపాల గురించి టైమ్ లైన్స్ నిర్దేశించుకుని, సమన్వయం చేసుకొవాలని మాధవీలత స్పష్టం చేశారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఓటరు నమోదు నుంచీ పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్ల లో అవగాహన కల్పించడం కోసం చక్కటి ప్రచార కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రచార కార్యక్రమాలలో వినూత్న ఆలోచనలకు సృజనాత్మకత జోడించి ప్రతిపాదనలతో రావాలని సూచించారు. 18-19 సంవత్సరాల మధ్య అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావలసిన ఉన్న దృష్ట్యా ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా పాఠశాల విద్యా అధికారి కే. వాసుదేవ రావు, ఎస్ఎస్ఎ ప్రాజెక్ట్ అధికారి ఎస్. సుభాషిణి, ఆర్ ఏం సి వైద్య అధికారి డా వి. వినూత్న, డిప్యూటీ డి ఈ వో - ఈ. నారాయణ రావు, కలక్టరేట్ ఎన్నికల సిబ్బంది సునీల్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య మోడల్ పాఠశాలలో ఫేర్వెల్ వేడుకలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి ఏకలవ్య మోడల్ పాఠశాలలో గురువారం సాయంత్రం ఫేర్వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులు స్టేజ్ మీద పాటలు పాడి,నృత్యం చేశారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో కింద తరగతి విద్యార్థులు, గేయాలు, డాన్సులతో ఘనంగా వీడ్కోలు చెప్పారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు మెరుగైన విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించ వచ్చని ప్రిన్సిపాల్ కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, నాన్ టీచింగ్ బృందంవిద్యార్థినీ విద్యార్థులు, పేరెంట్స్ ఉన్నారు.

రైతు కార్మిక, కర్షక సంయుక్త సమ్మెకు మద్దతుగా సీఐటీయూ ర్యాలీ

కూనవరం, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతు కార్మిక కర్షక సంయుక్త మద్దతుగా కూనవరం మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో టేకులబోరు నుండి కూనవరం వరకు ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు పునెం సత్యనారాయణ కొమరం పెంటయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ కార్మికులను నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే దానికి చట్టం చేయకుండా కార్పొరేట్లు ఆ లాభం చేకూరే విధానాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ కు నిధులు పెంచాలని.డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాయం సీతారామయ్య, మేకల నాగేశ్వరరావు, ప్రసన్న, సైకం లలిత,ముత్తమ్మ, రేణుక భద్రమ్మ జ్యోతి,మణి, అన్నపూర్ణ, లక్ష్మి, రవీంద్ర సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత మనందరి బాధ్యత..

- దేశానికి పట్టుకొమ్మలు గ్రామ సీమలు
- జగనన్న స్వచ్ఛ సంకల్పానికి మేము సైతం
- గత నెల రోజులుగా రూరల్ నియోజకవర్గంలోని గ్రామ వార్డుల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణ
- స్వయంగా చీపురు పట్టి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణుగోపాలకృష్ణ.
- ప్రజారోగ్య పరిరక్షణకు స్వచ్ఛత మన అందరీ బాధ్యత
- మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ దిశగా మంత్రి వేణుగోపాలకృష్ణ అధికారులకు దిశా నిర్దేశం
- మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్,మేజర్ న్యూస్ : దేశానికి పట్టుకొమ్మలు గ్రామ సీమలని, జగనన్న సంకల్పానికి మేము సైతం అనే విధంగా రాష్ట్రానికి ఆదర్శంగా రూరల్ నియోజకవర్గం లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం, కోలమూరు, కొంతమూరు, రాయుడు పాకల గ్రామాల్లో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసు కోవడం తోపాటు, డ్రైనేజీ మురుగు నీరుపారుదల, పారిశుద్ధ సమస్య పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో గడిచిన 5 ఏళ్లలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనందున 15 వ ఫైనాన్స్ సంఘం నిధులు లేమితో స్వచ్ఛత లోపం కనబడుతోందన్నారు. వాటిని సమర్థ నాయకత్వం ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పర్యటిస్తూ సమస్యలు పరిష్కార దిశగా సభ్యులు తీసుకుంటున్న మన్నారు. గ్రామాలు స్వచ్ఛతతో మెరుగైన పారిశుద్ధ్యం ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమంలో అధికారులు స్థానిక నాయకులు నియోజకవర్గ నాయకులు ఎంతో బాధ్యతగా స్ఫూర్తిదాయకంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న సంకల్పానికి మేము సైతం అనే విధంగా రాష్ట్రానికి ఆదర్శంగా రూరల్ నియోజకవర్గం లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అందరీ భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రూరల్ నియోజకవర్గంలో కోలమూరు, కొంతమూరు, రాయుడుపాకలు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ పటిష్టతకు నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో ఎక్కడ పారిశుద్ధ్య లోపం కనపడకుండా ప్రజా ఆరోగ్య పరిరక్షణకు మెరుగైన శానిటేషన్ దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. దేశంలో మనం ఎంతో గర్వంగా జీవించేందుకు ఆనాడు మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలకులతో అన్న మాటలు.. నా దేశంలో మారుమూల ప్రాంతంలో జీవిస్తున్న వారి అవసరాలు తీర్చడానికి నా వాడు ఎవరైనా వస్తారా అని ఎదురుచూసే వారి కొరకు చట్టాలు రూపొందించడం అవసరమని గాంధీజీ ఆనాడు అన్నారని మంత్రి పేర్కొన్నారు. స్వాతంత్రానంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రామాణిక గ్రంథం అయిన రాజ్యాంగాన్ని రూపొందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలన కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయంతో పనిచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా.. పేదరికం నిర్మూలన చేయలేకపోయారని, పేదరిక నిర్మూలనకు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో పాటు విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ను ఇచ్చారన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసి పేదలకు ఆరోగ్య, ఆర్థిక భద్రతలకు భరోసా కల్పించిన ఏకైక నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. తండ్రి బాటలో నేడు తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వాలంటరీ, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి వారి ఇంటి ముందుకే సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ కోలమూరు, కొంతమూరు, రాయుడుపాకల గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రయోజనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాయుడు పాకల గ్రామ ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడే వారు సమస్యలను తెలుసుకున్నారు. మంత్రి వేణుగోపాలకృష్ణ పర్యటనలో ఎమ్మెల్సీ కౌవురు శ్రీనివాస్, సచివాలయం-1 కన్వీనర్ కొంతమూరు పంచాయతీ మెల్లిమి గబ్రియేల్...స్థానిక నాయకులు చెరుకూరి సత్తిబాబు, అత్తిలి భీమశంకరం ఆనెం శ్రీను, షక్ చానా తదితరులు పాల్గొన్నారు.

రైతు అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఔషధ, సుగంధ మొక్కల పెంపకం ప్రాథమిక ప్రాసెసింగ్, నాణ్యత, విలువ జోడింపు మరియు మార్కెటింగ్ అంశాలపై సిఎస్ఐఆర్-సిఐఎంఏపి ప్రాంతీయ పరిశోధనా స్థానం, హైదరాబాద్ వారు ఐసిఏఆర్-ఎన్ ఐఆర్సిఎ మరియు కృషి విజ్ఞాన కేంద్రం, కలవచర్ల వారి సౌజన్యంతో రైతు అవగాహన సదస్సును 16.02.2024వ తేదీన సి.టి.ఆర్.ఐ సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసిఎఆర్- సిటిఆర్ఐ డైరెక్టర్ మాగంటి శేషు మాధవ్ అధ్యక్షత వహించగా సిఎస్ఐఆర్ కేంద్రీయ ఔషధ మరియు సుగంధ మొక్కల సంస్థ పరిశోధనా కేంద్రం హైదరాబాద్ శాస్త్రవేత్తలు డా జె కొటేష్ కుమార్, సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఇంజినీర్ జి. కిరణ్ బాబు, చీఫ్ సైంటిస్ట్ డా కెవిఎన్ సత్యా శ్రీనివాస, శాస్త్రవేత్తలు, కేవీకే అధికారులు, ఎఫ్ పి వో సభ్యులు, రైతులు, ఎపి సీఎన్ఎఫ్ సభ్యులు, రైతు మహిళలు పాల్గొన్నారు. డా.వి.ఎస్.జి.ఆర్. నాయుడు, హెడ్, కెవికె, కలవచర్ల స్వాగతోపన్యాసం చేస్తూ ఔషధ మరియు సుగంధ మొక్కల పెంపకం పై జిల్లాలోని రైతులను ప్రోత్సహించే దిశగా సిఐఎంఏపి కేంద్రీయ ఔషధ మరియు సుగంధ మొక్కల సంస్థ ప్రాంతీయ పరిశోధనా కేంద్రం, హైదరాబాద్ వారి సహకారంతో 'రైతు అవగాహన సదస్సు' నిర్వహించడం జరిగిందని తెలిపారు.

పశువుల కంటైనర్‌పై పోలీసుల దాడి

- 40 పశువులు స్వాధీనం
- ఐదుగురిపై కేసు నమోదు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : కబేళాకు అక్రమంగా పశువులను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం కంటైనర్ పై దాడి చేసిన పోలీసులు 40 పశువులను స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే... ఇచ్చాపురం జిల్లా మానాపురం పశువుల సంత నుండి కృష్ణా జిల్లా గుంటూరు మండలం హనుమాన్ జంక్షన్ కు కంటైనర్ వాహనంలో 40 ఎద్దులను అక్రమంగా గోవధకు తరలిస్తున్నారని ముందుగా అందిన సమాచారం మేరకు అప్రమత్తమైన గొల్లప్రోలు పోలీసులు మండల పరిధి వన్నెపూడి జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై తనిఖీలు చేపట్టారు.కత్తిపూడి నుండి రాజమండ్రి వైపుగా వెళుతున్న కంటైనర్ ను అనుమానించిన పోలీసులు ఆపి పరిశీలించగా వాహనంలో 40 ఎద్దులు తాళ్లతో బంధించి ఉన్నట్లు గుర్తించారు.దీంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ కు తరలించారు. పశువులను భద్రత నిమిత్తం గోశాలకు తరలించారు. పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు కూలీలు,కంటైనర్ డ్రైవర, క్లీనర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలాజీ తెలిపారు.

-తప్పించుకుంటున్న అసలు నిందితులు

నిత్యం వందలాది పశువులను అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో ఘాటీ శీను, కాకినాడ జిల్లాలో కోరుకొండ శీను ఈ దంద సాగిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.అప్పుడప్పుడు తూతూ మంత్రంగా కూలీలపై కేసులు నమోదు చేసి అసలు నిందితులను కేసులు నుండి తప్పిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.మామూళ్లు మత్తులో కొంతమంది అధికారులు గోవుల అక్రమ రవాణాకు సహకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. హైవే పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది పోలీస్ అధికారులు పెద్ద ఎత్తున నెల వారి లంచాలు అందుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

సొసైటీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

అనపర్తి, మేజర్ న్యూస్ : అనపర్తి ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి తన స్వగ్రామమైన అనపర్తి మండలం, పాలమూరు గ్రామంలో తన తండ్రి పేరున 45 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సొసైటీ భవనాన్ని శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసిందని, అందులోనూ ప్రధానంగా రైతులకు ఎంతో మేలు చేసే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. గతంలో ఇక్కడ ఉండే సొసైటీ భవనం శిథిల వ్యవస్థకు చేరుట వల్ల పూర్తిగా తీసివేసి,ఆ స్థానంలో నూతన సొసైటీ భవనాన్ని నిర్మించడం జరిగిందని, ఈ భవన నిర్మాణానికి గ్రామంలోని స్థానిక నాయకులు, ప్రజలు అందించిన సహకారం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు, జడ్పిటిసి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీలు, పూర్వపు జిల్లా పరిషత్ ప్రతిపక్ష నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నవరప్పాడు వెంకన్న ఆలయంలో రథసప్తమి వేడుకలు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరపాడు గ్రామంలో 16 నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 16వ తేదీ శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు వేద పండితులు స్వామివారి ఆలయానికి వచ్చిన భక్తులచే సూర్య నమస్కారాలు చేయించారు స్వామివారి ఆలయం వెలుపల ఆవుపేడ పిడకలతో పాయసం వండి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు రథసప్తమి సందర్భంగా అన్నవరప్పాడు వెంకన్నకు విశేష పూజలు నిర్వహించారు ఆలయ కార్యనిర్వహణధికారి మీసాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆలయానికి విచ్చేసిన భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేసి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందించారు.

గంజాయితో యువకుల అరెస్టు

అనపర్తి,మేజర్న్యూస్ : గంజాయి మహమ్మారి పట్టణాలకే కాకుండా పల్లెల్లో కూడా చాప కింద నీరులా నడుస్తుంది. మండలంలోని అనపర్తి గ్రామంలో గంజాయిని నిలవబెట్టుకుని, గంజాయిని కాలుస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు వ్యక్తులు పరార్‌లో ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ కొంతమంది యువకులు మత్తు పదార్థాలకు బానిసలై గంజాయి తదితర మారక ద్రవ్యాలను ఉపయోగిస్తున్నారని, అందులో భాగంగానే కొంతమంది యువకులు అనపర్తి లోని పద్మశ్రీ థియేటర్ వీధిలో ఉన్న కర్రి రమేష్ రెడ్డి ఇల్లు అద్దెకు తీసుకుని ఆఇంట్లోదొంగచాటుగా గంజాయి కాలుస్తున్నారని,మాకు వచ్చిన సమాచారం ప్రకారం సీఐ, ఎస్ఐ,డి.టివారి సిబ్బందితో వెళ్లగా అక్కడ గంజాయితో కర్రి అజయ్గోపాలకృష్ణారెడ్డి ,దుప్పల పూడిగ్రామనికి చెందిన తాతపూడి దివాకర్ ,అనపర్తి గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలుడు గంజాయితో దొరకగా,జాగా వరపు సాయి, పిల్లి కార్తీక్ తప్పించు కున్నారని, దొరికిన వారి వద్ద ఒక కేజీ 1.127 గ్రామలు గంజాయిని స్వాధీన పరుచుకుని కోర్ట్ నందు ప్రొడ్యూస్ చేసామని అన్నారు. వీరికి గంజాయి సప్లై చేసిన వారిని మరియు విరుతోపాటు గంజాయి కాలుస్తున్న వాళ్ళని త్వరలో అరెస్ట్ చేస్తామని, ఎక్కువగా దుప్పలపూడి గ్రామంలోని మరియు అనపర్తి గ్రామంలోనూ గంజాయి యువకులు సేవిస్తున్నారని సమాచారం ఉన్నదని అన్నారు. మరకద్రవ్యాలకు అలవాటు పడి యువకులు తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, యువత చెడు మార్గాల వైపు వెళ్లకూడదని, మత్తు పదార్థాలు విక్రయించేవారు, వినియోగిం చే వారు చట్ట ప్రకారం శిక్ష అర్హులు అవుతారని అన్నారు.

రాష్ట్రంలో జగనన్న సుపరిపాలన అందిస్తున్నారు

- ఎంత మంది పోటీకి వచ్చినా జగన్‌ను తాకలేరు
- మండల పర్యటనలో హోంమంత్రి తానేటి వనిత

గోపాలపురం,మేజర్న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న సుపరిపాలన అందిస్తున్నారని..ప్రతి ఇంటికి మేలు చేకూర్చారని రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. మండల పర్యటనలో భాగంగా రెండో రోజు కరగపాడు, కొవ్వూరుపాడు, గుడ్డిగూడెం, రేగులకుంట గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సర్కారు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుతీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలంటే ప్రజలు జగన్‌కు అండగా ఉండాలని కోరారు. ఎంతమంది కలిసి వచ్చినా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వనిత కోరారు. గుడ్డిగూడెం గ్రామంలో నాయకులతో నిర్వహించిన సమావేశంతో మంత్రి మాట్లాడుతూ గోపాలపురం%--%సాగిపాడు వరకూ గల రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్తాపన చేస్తామని ప్రకటించారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మ్యానిఫెస్టోలో ఇచ్చిన అంశాల్లో 99 శాతం హామీలను అమలు చేశామని, ఇచ్చిన హామీలనే కాకుండా.. ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ ఉందన్నారు. ఇతర రాష్ట్రాలు మన వాలంటీర్ వ్యవస్థను అమలు చేయాలని చూస్తున్నాయని, ఇది ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి విజనరీకి తార్కాణమని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఇంటింటా ప్రతీ ఒక్కరికీ మంచి జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తిగా, కుటుంబ పెద్దగా సీఎం బాధ్యతలు తీసుకుని అండగా నిలుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎవరికైనా కొత్త పెన్షన్ మంజూరుకావాలంటే.. కులం, మతం, పార్టీ చూసి జన్మభూమి కమిటీలు సిపారసు చేస్తే అప్పుడు పెన్షన్ దారులు ఎవరైనా చనిపోతే గానీ వారిస్థానంలో గానీ కొత్తగా పెన్షన్ ఇవ్వలేని దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందజేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఒక అడుగు వేస్తే.. ఆయన బిడ్డగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మంచి చేయడానికి నాలుగు అడుగులు ముందేకేస్తున్నారని తెలిపారు. పిల్లలకు అమ్మఒడి, మహిళలకు చేయూత, ఆసరా, కాపునేస్తం, ఈబీసీ నేస్తం వంటి ఎన్నో పథకాల అమలు మహిళా సాధికారిత వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికలకు మోసపూరిత హామీలతో పసుపు, ఎరుపు రంగులు కలసి వస్తాయన్నారు. ప్రజలు అప్రమత్తతో ఉండి మీకు మేలు జరిగితే మళ్లీ జగనన్న ఆశీస్సులు అందించాలని హోంమంత్రి కోరారు. గత ఎన్నికల్లో 175 స్థానాలకు గాను 151 స్థానాలు సాధించి రికార్డు సృష్టించామన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఉత్సాహం చూస్తుంటే రానున్న ఎన్నికల్లో 175 కి గానూ 175 స్థానాల్లో ఘనవిజయం సాధించడం ఖాయమనిపిస్తోందని వనిత ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెయస్.జవహర్ రెడ్డి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి భూముల రిజిస్ట్రేషన్, రీ సర్వే, ఇనాం అసైన్ ల్యాండ్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, ఆరోగ్యశ్రీ అంశాలపై కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కే.మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, ఆర్ డబ్ల్యు ఎస్ రాష్ట్ర స్థాయి ప్రధాన ఇంజనీర్ వి. రవికుమార్ , ఇతర జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత జిల్లా ప్రగతిపై సమగ్ర నివేదికను వివరిస్తూ, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు రిజిస్ట్రేషన్‌లో భాగంగా జిల్లాలో 63,389 మందికి గాను 43,914 ఇళ్ళ రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకం కింద జిల్లాకు చెందిన 48 లక్షల పని దినాలకి గానూ 45 లక్షల 42 వేల (94.62%) మేర లక్ష్యాలను సాధించడం జరిగిందనీ పేర్కొన్నారు. జిల్లాలో రీ సర్వే ప్రక్రియలో భాగంగా ఈనాం - అసెస్మెంట్ భూములకు సంబంధించిన 62 గ్రామాల్లో 1622 ఎకరాలలో 1370 ఎకరాల్లో అసెస్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను పంపిణీ చెయ్యడం కోసం మెడికల్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారుల ద్వారా సమన్వయం చెయ్యడం జరుగుతోందని అన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి కార్డుల పంపిణీ కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 5,60,000 వేల హెల్త్ కార్డులకుగాను 4,32,000 కార్డులు అందాయని, వాటిలో 3,44,000 పంపిణీ చేయడం జరిగిందనీ అన్నారు. డీ వార్మింగ్ డే ను ప్రభుత్వ, ప్రవేట్ స్కూల్స్‌లో చేపట్టినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2 దశ శిబిరాలను ప్రణాళిక మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్. చీఫ్ ఇంజనీర్ వి. రవికుమార్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఆర్ డబ్ల్యు ఎస్ - ఎస్ ఈ డీ. బాల శంకర రావు, డిపివో డి. రాంబాబు , డ్వామా పిడి ఏ . ముఖ లింగం, వైద్యాధికారులు డా కె. వేంకటేశ్వర రావు, డా పి. ప్రియాంక, డి ఐ వో బి. వేంకటేశ్వర రావు, పిఆర్ఎస్ఈ ఎండి ఆలిముల్లా, తదితరులు పాల్గొన్నారు

అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు చట్టాన్ని తేవాలి

- కార్మిక వ్యతిరేక లేబర్ కోట్లను రద్దు చేయాలి

గోపాలపురం, మేజర్న్యూస్ : అన్ని పంటలకు గిట్టుబాటు ధరల చట్టాన్ని తేవాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు గోపాలపురం మండలం దొండపూడిలో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను చేపట్టారు.ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా నాయకులు మేడిశెట్టి అప్పారావు వెంగళ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సభలో ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కురుసం లత మాట్లాడుతూ మోడీ తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని వాపోయారు. వీటిని వ్యతిరేకంగా ఢిల్లీలో ఏడాదికి పైగా రైతాంగం ఉద్యమాన్ని కొనసాగించిందని అన్నారు. ఈ ఉద్యమంలో అనేకమంది రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం యొక్క తీవ్రమైన అణిచివేత నిర్బంధాన్ని ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు తీసుకొని వెళ్లి మోడీ మెడలు వంచి విజయాన్ని సాధించారని అన్నారు. ఉద్యమ సమయంలో దేశ రైతాంగానికి మోడీ ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. అదేవిధంగా రైతుల పైన పెట్టిన అక్రమ కేసులను నేటి వరకు ఎత్తి వేయలేదని విమర్శించారు. దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయడానికి హర్యానా నుండి ఢిల్లీ వెళ్ళిన రైతాంగం పైన అనేక విధాల దాడులు చేస్తుందని విమర్శించారు. డ్రోన్ల ద్వారా రైతాంగం పైన ప్లేలేట్లను ప్లాస్టిక్ బుల్లెట్లను కురిపిస్తూ భాష్పవాయువును ప్రయోగిస్తూ రైతాంగం పైన తీవ్రమైనటువంటి నిర్బంధాన్ని కొనసాగిస్తుందని విమర్శించారు. అదే విధంగా భారత కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి అనేక త్యాగాలు చేసి తెచ్చుకున్నటువంటి 44 లేబర్ చట్టాలను కుదించివేసి నాలుగు లేబర్ కోట్లుగా తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో కార్మిక కర్షక ఉద్యమాల దాటిని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఘనంగా ఆంధ్ర బాప్టిస్ట్ జూబ్లీ చర్చి వజ్రోత్సవ వేడుకలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి వజ్రోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయ

భక్తులు మర్చిపోయిన బ్యాగ్ తిరిగి అప్పగింత

సెక్యూరిటీ గార్డ్‌కు భక్తుల అభినందన

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో శుక్రవారం వెయ్యి రూపాయలు వ్రతమండపం నందు బెంగళూరుకు చెందిన భక్తులు హ్యాండ్ బాగ్ మర్చి మర్చిపోయి వెళ్ళిపోయారు. ఆ బ్యాగు సెక్యూరిటీ గార్డు వెంకట్రావు చూసి దానిని తీసుకొచ్చి కమాన్ కంట్రోల్ నందు అప్పగించారు. ఆ బ్యాగులో ఉన్న సమాచారం మేరకు భక్తులకు ఫోన్ చేసి విశాఖపట్నం వెళ్లిపోయిన వారిని శ్రీ సత్యదేవుని సన్నిధికి రప్పించి కమాన్ కంట్రోల్ నందు వారికి అప్పగించారు. ఆ భక్తులు బ్యాగు వస్తువులు అన్నవరం దేవస్థానం వారు అప్పగించినందుకు చాలా ఆనందపడ్డారు.

ఏకాహంలో పాల్గొన్న పలు భజన సమాజాలు

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని, శుక్రవారం చిన రామాలయం (శెట్టిబలిజ రామాలయం) 10వ వార్షికోత్సవం పురస్కరించుకుని శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం పర్యవేక్షణలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం, గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఏకాహం భజన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈ ఏకాహం కార్యక్రమం గ్రామ పురోహితులు గోవిందవర్జుల శ్రీనివాసశర్మ చేతుల మీదుగా పూజా కార్యక్రమంతో ప్రారంభమై, ఉదయం 6 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు ఈ ఏకాహం నిర్విఘ్నంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఓంశక్తి మహిళా భజన సమాజం(గోరింట), రంగంపేట మండలం జి.దొంతమూరు మహిళా భజన సమాజం, పిఠాపురం మండలం విరవ మహిళా భజన సమాజంతో పాటు పలు భజన సమాజాలు పాల్గొన్నాయి.

ప్రతీ నిరుపేదకూ స్వంత ఇల్లు.. అదే జగనన్న సంకల్పం

- ధవళేశ్వరం వడ్డెర కాలనీలో 256 మంది అర్హులైన లబ్ధిదారులకు గృహాలు పంపిణీ
- గత పాలకులు నిర్లక్ష్యం వల్ల ఇళ్ల పంపిణీలో జాప్యం.
- ఆశయం తప్ప ఆశ లేని నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి
- టిడ్కో గృహాల పంపిణీ సభలో
వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్ రామ్

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ప్రజలకుఅత్యంతనమ్మకంఉందని,పాలకులురాజ్యాంగబద్ధంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తూ పాలన సాగించడం వలన సాధ్యమవుతుందని, అందుకు నిదర్శనమేనేడుటిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడమని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు.

శుక్రవారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ధవళేశ్వరం వడ్డెర కాలనీలో 256 టిడ్కో గృహాలను రాజమండ్రీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి, రూడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి మంత్రి వేణు గోపాల్ టిడ్కో లబ్ధిదారులకు గృహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆశయం తప్ప ఆశ లేని నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అందుకు నిదర్శనం గత పాలకులు డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు 14 వేల కోట్లు బకాయిలను చెల్లిస్తామని మాట తప్పితే అది కాస్త 25 వేల కోట్లుకు చేరిందన్నారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానం మేరకు నాలుగు విడతల్లో ఆసరాగా రూ .25వేల కొట్లు రుణమాఫీ చేసి చూపించిన నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. లబ్ధి దారులకు గృహాలు అందజేయడంలో గత పాలకులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల సహకారం చేయాలన్నదే లక్ష్యంగా నేడు ధవళేశ్వరం వడ్డెర కాలనీలో 256 మంది అర్హులైన లబ్ధి దారులకు గృహాలను అందిస్తున్నా మన్నారు. పేదవాడిని ఉద్ధరించాలనే లక్ష్యంతో పేదరికం నిర్మూలనే ఆశయంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి పాలన సాగిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో రైతులు రుణమాఫీ చేద్దామంటే ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయవద్దని, మాట ఇచ్చి మడం తిప్పవద్దన్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం జగన్మోహన్ రెడ్డి సంకల్పమని.. అయితే ప్రతిపక్ష నేతలు కోర్టులను ఆశ్రయించి స్టే తేవడం వల్ల ఇళ్ళ స్థలాలు పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందనన్నారు.సీఎంజగన్మోహన్‌రెడ్డి మాటిచ్చారంటే చేసి తీరతారని, గత పాలకొల్లు పాలనలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ భృతి.. ఇలా అనేక వాగ్దానాలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కటీ నెరవేర్చలేదన్నారు.వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దఫదఫాలుగా డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని అన్నారు. అదే మాదిరిగా పేదలకు ఇళ్ళ స్థలాలు, ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. రాజమండ్రిలో అర్హత కలిగి, హామీ పత్రం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ త్వరలోనే ఇళ్ళ స్థలాలు అందజేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. టిడ్కో గృహాలు నిర్మించిన తర్వాత దీర్ఘకాలంగా వినియోగంలో లేకపోవడం వల్ల , అన్నీ శుభ్రం చేసి వచ్చే మంగళవారం నాటికి అప్పగిస్తామని తెలిపారు. ఈలోగా రథసప్తమి పర్వదిన సందర్భంగా కొబ్బరికాయ కొట్టి, పాలు పొంగించుకోవచ్చునని అన్నారు. ఎంపీగా తనపదవీకాలంలో రాజమండ్రి నగరాన్ని రూ.400 కోట్లతో ఎంతగానో అభివృద్ధి చేశానని చెప్పారు. నగర వాసుల సంపూర్ణ ఆశీస్సులు, మద్దతుతో మరింతగా అభివృద్ధి చేసి..విశ్వ నగరంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు అందించడంలో జాప్యం జరిగిందని , నేడు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించడం వలన నేడు లబ్ధిదారులకు అందిస్తున్న మన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని వారి ఇంటి వద్దకే అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, సంకిస భవానీ ప్రియ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, వైసీపీ సీనియర్ నేత సక్కా శ్రీనగేష్ స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి భక్తులు రద్దీ తాకిడి అంతకంతకు పెరుగుతున్నందున ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారి దర్శనం గంటల తరబడి కాకుండా సునాయాసంగా అయ్యేందుకు వీలుగా ప్రత్యేక భారీ గేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన భవన నిర్మాణం పనులు, తొలితిగదుల పూర్తి చేసేందుకు వీలుగా తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు సత్యానందరావు గెలవాలని పాదయాత్ర

- పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామం (గొల్లగూడెం) తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కోనసీమ తిరుమలగా ప్రసిద్ధ చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ గెలవాలి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలి, సత్యానందరావు ఎమ్మెల్యేగా గెలవాలని, ప్రజలకు మంచి జరగాలని పాదయాత్ర చేస్తున్నందుకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్ రాజు, కోట వెంకటేశ్వరరావు, పొడగట్లపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

'స్పందన' వినతులను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అందిన వినతులను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డీ.తిప్పే నాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ స్పందన హాలులో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు లతో కలిసి డీఆర్వో తిప్పే నాయక్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యల పై మొత్తం-18 అర్జీలు రాగా వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులకు పంపించి నిర్దిష్ట గడువులోగా పరిష్కారించ వలసిందిగా ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా డీఆర్వో తిప్పే నాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందనలో అందిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం శుక్రవారం 4 గంటల నుంచి 5గంటల వరకు ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించారు. ఉద్యోగుల ఇంక్రిమెంట్స్, బదిలీలు, పెన్షన్, జీపీఎఫ్ వంటి ఇతర అంశాలపై మొత్తం 08 అర్జీల అందాయి. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో మానసిక ఉల్లాసానికి, సృజనాత్మక కళల పట్ల మక్కువ పెంచడానికి క్రమం తప్పకుండ ప్రతీ విద్యాసంవత్సరం వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మోడరన్ ప్రైమరీ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక ముచ్చిమిల్లిలో ఉన్న మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో కోలాహాలంగా జరిగిన వార్షికోత్సవంలో చిన్నారులకు జరిగిన పట్టా ప్రధానోత్సవం చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కనుల పండుగగా సాగాయి. అనంతరం మోడరన్ విద్యాసంస్థల హైస్కూల్, ఇంటర్ విద్య అభ్యసించి ఇటీవలే ఎస్.ఐ. పోస్టుకు ఎంపికైన కారుమూరి సూర్యవంశీ, మేడిశెట్టి లక్ష్మి సత్యవతిలను మోడరన్ విద్యాసంస్థల అధినేత ఇన్నోవేటింగ్ ఐకాన్ పురస్కారంతో సత్కరించారు. అలాగే పది సంవత్సరాలుగా మోడరన్‌లో విద్య అభ్యసిస్తున్న 12 మంది పేరెంట్స్‌ని డివోటెడ్ పేరెంట్స్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయిన్ జి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ప్రజ్ఞా పాటవాలు చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైకాపా పాలనలో అటకెక్కిన అభివృద్ధి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ పోర్ట్ సహజసిద్ధంగా ఏర్పడినది అని, దీనిమీద ఆధారపడి ఎన్నో కుటుంబాలు తరతరాలుగా జీవిస్తున్నాయన్నారు. అలాంటిది నేడు ఈ వై.సి.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఇక్కడ కొత్తగా అభివృద్ధి జరగడం అటుంచి, ఉన్నది కూడా నాశనమైపోతోందని కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ముత్తా శశిధర్ నాయకత్వంలో వాసంశెట్టి శ్రీను ఆధ్వర్యంలో దూది మిల్లు ప్రాంతంలో మన కాకినాడ పోర్ట్ మన పని హక్కు కోసం ఈ జగన్ ప్రభుత్వం పై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ కాకినాడ పోర్ట్ సహజసిద్ధంగా ఏర్పడినది అని, దీనిమీద ఆధారపడి ఎన్నో కుటుంబాలు తరతరాలుగా జీవిస్తున్నాయన్నారు. మరి అలాంటిది నేడు ఈ వై.సి.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఇక్కడ కొత్తగా అభివృద్ధి జరగడం అటుంచి, ఉన్నది కూడా నాశనమైపోతోందన్నారు. స్థానికులకి ఉపాధి పనులు తీవ్రంగా విఫలమైందనీ, స్థానికుల లారీలకు అవకాశం బయటవారికి ఇస్తున్నారనీ ఇది తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇక్కడివారికి పని ఇవ్వడం ఈ ప్రభుత్వ బాధ్యత అనీ దానిని ఈ ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం తుంగలోకి తొక్కుతోందని విమర్శించారు. జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వంలో స్థానికుల పని హక్కుని అమలుచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సాధనాల లోవరాజు, బర్రె అప్పారావు, సత్తిబాబు, దాసరి సత్యనారాయణ, దుర్గాని కిషోర్, పంతాడి దేవిడ్, రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బదే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేచర్ల పేటలో జనసేన 'దళితులకు న్యాయం కోసం మేము సిద్ధం'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో సిటి సహాయ కార్యదర్శి కంటా రవిశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం అనసూయమ్మమూర్తి కోలనీ, రేచర్ల పేటలో దళితులకు న్యాయం కోసం మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సిద్ధం అనే కార్యక్రమం ద్వారా పేద ప్రజల మీద యుద్ధం చేస్తున్నాడన్నారు. ఇక్కడ ఉంటున్న దళిత కుటుంబాలు అంబేద్కర్ సాక్షిగా వాళ్ళు పడుతున్న ఇబ్బందులు చెపుతున్నారన్నారు. 27 పథకాలు తీసేసాడని, ఈ జగన్మోహన్ రెడ్డి ఎవ్వరికి కూడా న్యాయం చేయలేదన్నారు. నా దళితులు అని చెప్పడం తప్ప ఇక్కడున్న వీళ్ళకి ఓల్డ్ ఏజ్ పించను తప్ప మరే కార్యక్రమాలు రావడంలేదని వాపోతున్నారన్నారు. ఉదాహరణకి అక్కడున్న ఒక మహిళకి ఇల్లు లేదు వీళ్ళు ఇవ్వలేదు చిన్నపిల్లలతో ఉన్న ఈవిడ జీవితం ఎలా సాగించాలని బాధపడుతోందన్నారు. ఇక్కడున్న దళితులు చదువుకోడానికున్న అంబేద్కర్ హాస్టల్ని కూడా మూసేసారనీ, ఎందుకని మేము ప్రశ్నిస్తే ఇంకా పెద్ద భవనం కడతామంటున్నారనీ అది ఇన్నాళ్ళయినా మొదలేకాలేదన్నారు. ఆనాడు ఎన్.టి.ఆర్ ఇచ్చిన ఓల్డ్ ఏజ్ పింలు తప్ప ఇక్కడ కొత్తగా ఇచ్చినది ఏమీలేదనీ మరి ఈ ముఖ్యమంత్రి దేనికి సిద్ధం అంటున్నాడని ప్రశ్నించారు. వీళ్ళని ఊరినుండీ తరిమెయ్యడానికా లేక వల్లకాడులోకి తోసెయ్యడానికా వీళ్ళ జీవితాలు నాశనంచేసి విధ్వంశం చేయడానికా దేనికి మీరు సిద్ధం అంటున్నారని తూర్పారబట్టారు. మానవతావాదమున్న మంచిమనిషి పవన్ కళ్యాణ్ అనీ, ఆయన పేదల అభ్యున్నతికోసం ప్రతి నిమిషం ఆలోచనలు చేస్తుంటారన్నారు. ఆయన నాయకత్వంలో ఉమ్మడికూటమి ప్రభుత్వాన్ని నెలకొల్పితే అద్భుతాలు చేస్తారనీ తీసేసిన పథకాలను పునరుద్ధరించడానికి మేము సిద్ధం అని నినాదాలు చేసారు. జనసేన పార్టీ దళితులకి న్యాయం చేయడానికి సిద్ధం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బదే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, పచ్చిపాల మధు, నావిటి శేఖర్, డి రమేష్ నాయుడు, కీర్తి, రమణమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు సాగునీరు అందర్శించడంలో అధికారుల నిర్లక్ష్యం....

- ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువ ద్వారా ఆదివాసి రైతులకు సాగునీరు అందించాలి
- భారత్ ఆదివాసి పార్టీ, ఆదివాసి జేఏసీ డిమాండ్

దేవిపట్నం, మేజర్ న్యూస్ : ముసురు మిల్లి ప్రాజెక్టు కాలువ ద్వారా ఆదివాసి రైతులకు సాగునీరు అందించాలని భారత్ ఆదివాసి పార్టీ,ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ అధీమారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు జిల్లా,దేవి పట్నం మండలం, దేవారం, శరభవరం గ్రామపంచాయతీల పరిధిలోని ఆదివాసీ రైతులకు ఆదివాసీ రైతులకు సుమారు వెయ్యి ఎకరాల వరకు సాగు భూములు ఉన్నాయన్నారు. ముసురుమిల్లి ప్రాజెక్టు నిర్మించి ఇప్పటికీ సుమారు 20 సంవత్సరాలు పూర్తవుతున్నాయన్నారు. శరభవరం,దేవారం గ్రామపంచాయతీల్లో రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో పంట కాలువలు, తీయడం జరిగిందన్నారు. ఈరోజు వరకు సార్వ పంటకు ఇరిగేషన్ శాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగా సక్రమంగా సాగునీరు అందడం లేదన్నారు. ఇదే ప్రాజెక్టు పంట కాలువ ద్వారా కొంతమంది రైతులకు సార్వ, దాళ్వా పంటలకు సాగునీరు సక్రమంగా అందించడంలో అంతర్యం ఏమిటని ఆదివాసీ రైతుల్లో ఒక్కడిగా ప్రశ్నిస్తున్నానన్నారు. ఇప్పటికైనా ముసురు మిల్లి ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి పంట కాలువలకు పూడిక తీసి దేవారం, శరభవరం గ్రామపంచాయతీల ఆదివాసీ రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని, ఆయాగ్రామాల ఆదివాసీ రైతులు, ఆదివాసీ జే.ఏ.సీ చైర్మన్ డిమాండ్ చేశారు.

అచ్యుతాపురంలో వైసిపికి షాక్

- వైసీపీని వీడి 50 కుటుంబాలు టిడిపిలో చేరిక
- సాదరంగా టిడిపి కండువాతో ఆహ్వానించిన జ్యోతుల నెహ్రూ

గోకవరం, మేజర్ న్యూస్ : గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో 50 కుటుంబాలు వైసీపీని టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ తెలుగుదేశంపార్టీ కండువాతో సాదరంగా ఆహ్వానించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అచ్యుతాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఉండేదని, కానీ ఈనాడు పరిస్థితి మారిందని, ఇటీవల కాలంలో వైసీపీని వీడి టిడిపిలో ఉవ్వెత్తిన చేరికలు జరిగాయని ఆయన అన్నారు.గతంలో కూడా భారీగా టిడిపిలో చేరికలు జరిగాయని ఇది మార్పుకు చిహ్నమని, పాత కొత్త కలయికతో టిడిపి పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతీ వర్గం నష్టపోయిందని ఆయన తెలిపారు. వైసీపీని వీడి టిడిపిలో జాయిన్ అయిన వారిలో చౌటపిల్లి కామరాజు, కొత్తపల్లి బలరామయ్య, కోలా చక్రం,యవ్వాకుల సుబ్బారావు,బత్తుల కృష్ణ,బత్తుల ఈశ్వరుడు, చోడసాని కనకం, చోడసాని శ్రీధర్,చోడసాని బుజ్జి, అత్తిలి ఆదినారాయణ, బుడ్డిగ వెంకటేష్,చిటికెన దుర్గాప్రసాద్,షేక్ యేసు, కొత్తపల్లి లక్ష్మీనారాయణ వీరితోపాటు 50 కుటుంబాలు టిడిపిలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజవర్గ, మండల, గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

అత్యంత వైభవంగా సూర్యజయంతి కన్నుల పండువగా రథోత్సవం దేవేరులతో గ్రామోత్సవం

పెదపూడి, మేజర్ న్యూస్ : సకల ప్రాణికోటికి జీవనధారమైన ప్రత్యక్షదైవం శ్రీ సూర్యనారాయణమూర్తి వారి జయంతి ఉత్సవము, రథసప్తమి రథోత్సవములు కనులపండువగా నిర్వహించబడ్డాయి. యావత్ భారతదేశంలోనే శ్రీవైష్ణవ సాంప్రదాయరీత్య పూజలు అందుకుంటున్న పెదపూడి మండలం గొల్లల మామిడాడలోని శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌజ్ఞ సమేత శ్రీసూర్యనారాయణస్వామి వారి రథసప్తమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. సూర్యదేవుని జన్మధిన ఉత్సవాలతో పాటు రథోత్సవాన్ని కూడా భక్తులు గోవింద నామస్మరణల మధ్య కనుల విందుగా అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, మాజీ ఎంఎల్ఏ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఉత్సవకమిటి చైర్మన్, మాజీ జెడ్పిటిసి సత్తి భగవాన్ రెడ్డి, చింతా దొరబాబు, ద్వారంపూడి వెంకటరెడ్డి(చింతపండు), ఛాంబర్ చైర్మన్ ద్వారంపూడి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, ఆలయ ధర్మకర్త కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి, ఆలయ ఈఓ మోర్త మురళీ వీరభద్రరావులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అత్యంత వైభవంగా రథోత్సవం జరిపించారు. తొలుత తెల్లవారుజామున సూర్యదేవుని మేలుకొలుపు సేవతో ప్రారంభమై సప్తనదీ జలాభిషేకములు, పంచామృతాభిషేకములు, ఆవుపాల అభిషేకములు జరిపించారు. రథసప్తమి సందర్భంగా ఆవుపేడ పిడకలపై రాగి పాత్రలో ఆవుపాలు, బెల్లం, బియ్యంతో చేసిన పాయసాన్ని స్వామికి నైవేద్యంగా సమర్పించి ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. వేదపఠనం, ఆధిత్యహృదయం అరుణం, సౌరం పారాయణాల మధ్య శ్రీస్వామి వార్కి నవకలస స్థాపన, నూతన వస్త్రాది పుష్పాలంకరణ అనంతరం విశేషార్చనలు జరిపించబడ్డాయి. నృత్యగీతాది మంగళవాయిధ్యాలతో స్వామి వారి రథోత్సవం జరిగింది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దీపారాధనలు, అమృతకుండి ప్రసాద వినియోగం జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి వెంకటనరసింహాచార్యులు మాట్లాడుతూ సూర్యజయంతి, రథసప్తమి రోజున రాగి పాత్రలో పాయశం వండి దేవునికి నైవేద్యం పెట్టి దానిని ప్రసాదంగా స్వీకరిస్తే సమస్త రోగములనుండి బయటపడి సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని, పిల్లలు లేని దంపతులు దీనిని తింటే పిల్లలు పుడతారని, పెండ్లి కాని వారు సేవిస్తే వివాహప్రాప్తి సిద్ధిస్తుందని వివరించారు. రథసప్తమి రోజున స్వామివారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలలో అన్నదానాన్ని అనప

రత్నగిరిపై రథసప్తమి వేడుకలు

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి సన్నిధిలో రామాలయం ప్రక్కన ఉన్న వార్షిక కళ్యాణ మండపం వేదిక వద్ద అత్యంత వైభవంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు. ముందుగా వేదపండితులు, ఆలయ అర్చకుడు, వ్రత పురోహితులు సూర్య భగవానుడికి సూర్య ఆరాధన, ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ ఆసనాల్లో ఘనంగా సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు, సూర్య నమస్కారాలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా సూర్య భగవానుడికి ప్రీతికరమైన ప్రసాదం పరమాన్నం నివేదించి నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. తదుపరి వచ్చిన భక్తులకు ప్రసాదం వితరణ గావించారు. రథసప్తమి పూజా కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి కె.రామచంద్ర మోహన్, ఆలయ ఏఈవో దామర వెంకటకృష్ణారావు, దేవస్థానం అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలని వినతి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : మోటార్ వాహనాల చట్ట సవరణ జి.ఓ నెం. సెక్షన్ 106(1) & 2 రద్దు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా ఆలీండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్సు ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా శుక్రవారం పెద్దాపురం మండలం దివిలిలో ధర్నా నిర్వహించి, అనంతరం దర్గా సెంటర్ నుండి ఆటో, లారీ, గూడ్స్‌వ్యాన్ డ్రైవర్లు ర్యాలీగా మున్సిపల్ సెంటర్ చేరుకుని, మున్సిపల్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి, అనంతరం ఆర్డీఓ కార్యాలయం చేరుకుని, ధర్నా నిర్వహించి, ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ ఎం.వి.భానుకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, లారీ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ నిరుపేదకూ ఇల్లు..అదే జగనన్న సంకల్పం

- టీడీపీ చంద్రబాబులా హామీలు ఇచ్చి తూచ్ అనడం జగనన్నకు చేతకాదు
- టీడీపీ నేతల వల్లే ఇళ్ళ స్థలాల పంపిణీలో జాప్యం
- టిడ్కో గృహాల పంపిణీ సభలో ఎంపీ భరత్

రాజమహేంద్రవరం రూరల్, మేజర్‌న్యూస్ : నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం జగన్మోహన్‌రెడ్డి సంకల్పమని..అయితే ప్రతిపక్ష టీడీపీ నేతలు కోర్టులను ఆశ్రయించి స్టే తేవడం వల్ల ఇళ్ళ స్థలాలు పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని రాజమండ్రి ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ తెలిపారు. శుక్రవారం రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం వద్దేర కాలనీలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలోరాష్ట్రమంత్రి చెల్లు బోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ, ఎంపీభరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి మాటిచ్చారంటే చేసి తీరతారని, చంద్రబాబు మాదిరిగా తూచ్ అనే రకం కాదన్నారు. గత టీడీపీ చంద్రబాబు పాలనలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, రైతులకురుణమాఫీ,నిరుద్యోగులకు ఉద్యోగావ కాశాలు, నిరుద్యోగభృతి..ఇలా అనేక వాగ్దానాలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దఫదఫాలుగా డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని అన్నారు. అదే మాదిరిగా పేదలకు ఇళ్ళ స్థలాలు, ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. పేదలకు ఇళ్ళు ఇవ్వకుండా అడ్డుకున్నదీ టీడీపీ వాళ్ళే, ఇప్పుడు ఇవ్వాలని రాజకీయ డ్రామాకు తెర తీస్తున్నదీ వారేనన్నారు. రాజమండ్రిలో అర్హత కలిగి, హామీ పత్రం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ త్వరలోనే ఇళ్ళ స్థలాలు అందజేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. టిడ్కో గృహాలు నిర్మించిన తర్వాత దీర్ఘకాలంగా వినియోగంలో లేకపోవడం వల్లన తలుపులు, కిటికీలు చెదపట్టాయని..మొత్తం అన్నీ శుభ్రం చేసి వచ్చే మంగళవారం నాటికి అప్పగిస్తామని తెలిపారు. ఈలోగారథసప్తమిపర్వదిన సందర్భంగా కొబ్బరికాయ కొట్టి, పాలు పొంగించుకోవచ్చునని అన్నారు.

నేనేమి చేశానో..నగరాన్ని అడిగితే చెబుతుంది.. రాజమండ్రి నగరానికి ఎంపీగా నేనేమి చేశానో రాజమండ్రి నగరాన్ని అడిగితే చెబుతుందని, చూస్తే తెలుస్తుందని ప్రతిపక్షాలను ఉద్దేశించి భరత్ చెప్పారు. ఎంపీగా రాజమండ్రి నగరాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించానన్నారు. దశాబ్దన్నర కాలం పాటు అనేక పదవులు అనుభవించిన లోకల్ టీడీపీ నేతలు ఏమి చేశారో ముందు చెప్పండన్నారు. గత 2015 పుష్కరాలకు రూ.2 వేల కోట్లతో ఏమి అభివృద్ధి చేశారంటే నోరు మెదపరని, బొక్కినది ఇంకా అరగలేదా అని ప్రశ్నించారు. ఎంపీగా తన పదవీ కాలంలో రాజమండ్రి నగరాన్ని కేవలం రూ.400 కోట్లతో ఎంతగానో అభివృద్ధి చేశానని చెప్పారు. నగర వాసుల సంపూర్ణ ఆశీస్సులు, మద్దతుతో ఎమ్మెల్యే అయితే మరింతగా అభివృద్ధి చేసి..విశ్వ నగరంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈకార్యక్రమంలో రుడాచైర్మన్‌రౌతు సూర్య ప్రకాశరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, సంకిస భవానీ ప్రియ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, వైసీపీ సీనియర్ నేత నక్కా శ్రీనగేష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్లమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

- పాల్గొన్న వైద్యులు, వైసిపి నాయకులు కంటే

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైసిపి కార్యవర్గ సభ్యులు కంటే వీర్రాఘవరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి విద్యతో పాటు వైద్యానికి, ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్నారని దానిలో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని రాఘవరావు పేర్కొన్నారు. అనంతరం వైద్యుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంప్ నందు సుమారు 245 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, బిపి షుగర్, ఇసిజి, హిమోగ్లోబిన్, టైఫాయిడ్, కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. వైద్యులు డా.విజయ్‌శేఖర్, డా.ఉషారాణి, డా.అనూష, డా.సి.సత్యలక్ష్మీ, డా.మాదూరి, పంచాయతీ సెక్రటరీ కళావతి, ప్రజలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 19న మున్సిపల్ ఆశీలు బహిరంగ వేలంపాట

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను అనగా ది.1-4-2024 నుండి 31-3-2025 వరకు పురపాలక సంఘం పరిధిలో రోడ్డు మార్జిన్‌లలో, రోజు వారీ మార్కెట్, వారపు సంత మార్కెట్, తీర్థ సమయములందు రుసుము వసూలు చేసుకొను గుప్త హక్కు కొరకు, మేకల కబేళా యందు రుసుము వసూలు చేసుకొను గుప్త హక్కు కొరకు ఈ నెల 19వ తేది ఉదయం (సోమవారం) 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం నందు బహిరంగ వేలంపాటలు నిర్వహించబడునని, మున్సిపల్ కమీషనర్ ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు.

జె.కొత్తూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 25 కుటుంబాల తెలుగుదేశం పార్టీలో చేరిక

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అత్తిరెడ్డి శ్రీను, అడపా పల్లం రాజు, దెయ్యాల శ్రీను, తుట్ట రవణ, తుట్టా సత్తియ్య, దెయా ్యల సూరిబాబు, వడ్డాది గోపి, ప్రగడ సతీష్, దువాపు శ్రీను, మాయలేటి శ్రీను, దెయ్యాల దుర్గ, కోరుకొండ త్రిమూర్తులు తదితర 25 కుటుంబాలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. జనసేన పార్టీ నాయకులు నకి రెడ్డి రాంబాబు, నకిరెడ్డి వెంకన్న, అడబాల నాగు, నకిరెడ్డి పండు, సిరిమల రాంబాబు తదితరులు టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ గెలుపు కోసం కృషి చేస్తామని మద్దతు తెలియ జేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ జగన్ పరిపాల నలో అన్ని వర్గాలు మోసపోయాయని 13 లక్షల కోట్ల రూపాయలు అప్పుతో రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చాడని అన్నారు. సిద్ధం అని గొప్పగా చెప్పుకుంటున్న నువ్వు దేనికి సిద్ధమని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో నాలుగు అంశాలతో నేను గెలిచిన తర్వాత విద్యా, వైద్యం, ఉద్యోగ కల్పన, సాగునీరు త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పల రాజు, కొత్త కొండబాబు, చల్లా రామ్మూర్తి, చింతల తాతబ్బాయి, దంట పెద్దకాపు, పైడిపాల సూరిబాబు, సుంక విల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, అడపా మైనర్, నకిరెడ్డి సూర్యవతి, తిప్పన సత్యవతి, వెలిశెట్టి శ్రీను, పాట్రు కృష్ణ, సర్వసిద్ధి లక్ష్మణరావు, కమ్మి ల వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి బుల్లెబ్బులు, పాల్గొన్నారు.

కార్మిక సంఘాలు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో రాస్తారోకో

కొవ్వూరు, మేజర్ న్యూస్ : దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె మరియు గ్రామీణ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో కార్మిక సంఘాలు మరియు ఐఎఫ్టి యు నాయకులు పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దు చేసిందని అన్నారు.అదేవిధంగా రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని దేశవ్యాప్తంగా లారీ ట్రక్కు డ్రైవర్ల పై హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకువచ్చిందనిఅన్నారు. ఈ చట్టం వల్లఎక్కడన్నా ప్రమాదం జరిగితే డ్రైవర్ కుఏడు సంవత్సరాలు జైలు శిక్ష 10 లక్షల జరిమానా విధిస్తారని తెలిపారు. ఈ పరిణామాలతో డ్రైవర్ల కుటుంబాలు రోడ్న పడతాయని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక చట్టాలు ఆపివేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు పై ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు సిహెచ్ రమేష్, ఏఐసిటియు నాయకులు కస్సే సత్యనారాయణ, ఐ ఎన్ టి యూ సి నాయకులు వేమన దుర్గారావు, నాగరాజు, క్రషర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంటా కృష్ణ, చిక్కాల నాగరాజు, లారీ డ్రైవర్ ఆపరేటర్స్ లారీ యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ భరత్‌కు మిగిలిన నియోజకవర్గాలు అవసరం లేదా..?

- ఆయా నియోజకవర్గ ప్రజల ప్రశ్న
- ఆయనో అవినీతి సామ్రాజ్య చక్రవర్తుట..?
- ఆవ భూములను ఎందుకు పంపిణీ చేయడం లేదు
- పేదలకు ఇళ్ల స్థలాలు... ఇళ్లు కోసం పోరాటం చేస్తుంటే తప్పా : మజ్జి రాంబాబు
- కమీషన్ లేనిదే కాలు మెదపరంట
- ప్రతి పనికి ఎంపీ భరత్‌కు 25 శాతం కమీషన్ కావాలంట : బేసరి చిన్ని

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వారి కిందే బోలేడు తప్పులు పెట్టుకుని గురివింద గింజ మాట్లాడడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాగా అలవాట్లైపోయిందని తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు అన్నారు. ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు అడపా శ్రీహరి, నక్కా శ్రీనగేష్‌లు మీడియా సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీలపై చేసిన వ్యాఖ్యలను ఖండిరచారు. కేవలం రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికే ఎంపీ భరత్ రామ్ పరిమితమైపోవడం వల్ల మిగిలిన నియోజకవర్గ వర్గాల ప్రజలు ఆయన కనిపించడం లేదని పోస్టర్లు వేయడంతో పాటు ఫిర్యాదులు కూడా చేస్తున్నారని తెలిపారు. ఒక్క రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ప్రజలు మాత్రమే ఓట్లు వేస్తేనే ఆయన ఎంపీ కాలేదన్న సంగతి గ్రహించాలన్నారు. ఆయన్నో అవినీటి సామ్రాజ్య చక్రవర్తికీ ప్రజలు కీర్తస్తున్నారని అన్నారు. కోర్టు తీర్పు అనుకూలంగా ఇచ్చిన్నప్పటికీ ఆవ భూములను ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. పేదల ప్రజలకు ఇళ్ల స్థలాలు, ఇళు ్ల కోసం పోరాటం చేస్తుంటే దానిని తప్పు పట్టడం సిగ్గు చేటన్నారు. రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఎక్కడా అని ప్రశ్నించే ముందుకు ఎంపీ భరత్ రామ్ వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎంపీ లోక్ సభ స్థానానికి కాకుండా అసెంబ్లీకి ఎందుకు పోటీకి దిగుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. మళ్లీ ఓట్ల కోసం వెళితే మిగిలిన నియోజకవర్గ ప్రజలు కొడతారన్న భయమా అని ప్రశ్నించారు. ఒక అంశంపై అసెంబ్లీలో ప్రశ్నించిన ఆదిరెడ్డి భవానీని కంటతడిపెట్టించేలా సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేసినప్పుడు వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. ఇదే విషయమై దిశ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ఎంపీ భరత్ అంత అవినీతి పరుడు ఇంకెవరూ లేరన్నారు. 10 నుంచి 15 లక్షలు విలువ చేసే బూరుగుపూడి ఆవ భూమిని 40 నుంచి 45 లక్షలకు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఇన్ని తప్పులు వారి కింద పెట్టుకుని ఎదుటి వారిపై నిందలు వేయడం సరైన విధానం కాదన్నారు. భరత్ రామ్‌కు ఉన్నంత పబ్లిసిటీ పిచ్చి ఇంకెవరికీ లేదని, ఎన్నో అభివృద్ధి పనుల చేసిన మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్ ఏనాడు పబ్లిసిటీ కోసం ప్రాకులాడకుండా ప్రజా సేవ చేశారన్నారు.

పవన్ కల్యాణ్ గురించి మాట్లాడే అర్హత వైకాపా నాయకులకు లేదన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు బేసరి చిన్ని మాట్లాడుతూ భరత్ రామ్ చేస్తున్న అభివృద్ధి పనులన్నీ నీటి పాలు... గోతుల పాలవుతున్నాయన్నారు. కార్పొరేషన్ నిధులతో పనులు చేస్తూ ఏదో ప్రత్యేక నిధులతో చేస్తున్నట్టు బిల్డప్ ఏంటని ప్రశ్నించారు. కార్పోరేషన్ ఎన్నికలు నిర్వహిస్తే మళ్లీ టీడీపీయే విజయం సాధిస్తుందని తెలిసి ఇప్పటి వరకూ ఎన్నికలు నిర్వహించలేదన్నారు. ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు టిక్కెట్ లేదని చంద్రబాబు కానీ... లోకేష్ కానీ ఫోన్‌లోనో లేక పక్కన కూర్చోబెట్టుకుని మీకేమై చెప్పారా అని అడపా శ్రీహరి, నక్కా నగేష్‌లను ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు మాని ప్రజలకు పనికొచ్చే పనులు చేయాలని సూచించారు. వైకాపావన్నీ స్కీమ్‌లు కాదని స్కామ్‌లని అభివర్ణించారు. ఆవ భూముల్లో జరిగిన అవినీతి అందరికీ తెలుసని, భూముల కొనుగోలు విషయంలో వేల కోట్టు మింగేసారని ఆరోపించారు. ఎంపీ భరత్ రామ్ అయితే ప్రతి పనికి 25 శాతం కమీషన్ అడుగుతున్నట్టు సమాచారమని ఆరోపించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేయాలని సూచించారు. ఇంకొకసారి ఆదిరెడ్డి కుటుంబం జోలికి వస్తే సహించేలేదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు సలాది ఆనంద్, శనపతి సత్తిబాబు, పోలాకి పరమేష్, వీరా రాము, కిలపర్తి నాగభూషణం, ఆసురి సుధాకర్, మేడికొండ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పైవేటు పాఠశాలల్లో 25శాతం సీట్లకు ధరఖాస్తులకు ఆహ్వానం

- డివైఇఓ ఆర్.జె.డి.రాజు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద పిల్లలకు 25శాతం సీట్లు ప్రవేశాలకు ధరఖాస్తులు కోరనున్నట్లు (ఇన్‌చార్జి పిఠాపురం) డివైఇఓ ఆర్.జె.డి.రాజు ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనార్టి వర్గ పిల్లలు, అనాథలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు ఇందుకు అర్హులని తెలిపారు. తమ నివాస ప్రాంతాలకు సమీపంలోని ఐబి, సిబిఎస్ఇ, ఐ.సి.ఎస్.ఇ., స్టేట్ సిలబస్‌ను అనుసరిస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల 14లోగా ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు తమ ఆధార్, ఇతర ధృవపత్రాలతో http://cse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 180042585992 సంప్రదించాలన్నారు. మండల విద్యాశాఖా ధికారి, మండల వనరుల కేంద్రం, గ్రామ సచివాలయాలలోను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చునని డివైఇఓ ఆర్.జె.డి.రాజు తెలిపారు.

టీ.కే.ఆధ్వర్యంలో కృష్ణకుమార్‌కు ఘన సత్కారం...

- సాహిత్య అవార్డు పొందడంపై కమిటీ సభ్యుల హర్షం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాజమహేంద్రి వారసత్వ సంపద పరిరక్షణ కమిటీ సభ్యుల సమావేశం స్థానిక ఎ.పి. పేపర్‌మిల్లు ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణసాయి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగింది. కమిటీ ఆర్గనైజర్, గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీ.కే. విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలుగు భాషా సేవారత్న పురస్కారాన్ని పొందిన కమిటీ కన్వీనర్ వి.ఎస్.ఎస్. కృష్ణకుమార్‌కు దుశ్శాలువా, పూలమాల, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు డాక్టర్ కర్రి రామారెడ్డి, కె.కె. సంజీవరావు, దేశిరెడ్డి బలరామ నాయుడు, ఎల్.వి. ప్రసాద్, కుడుపూడి పార్థసారథి తదితరులు కృష్ణకుమార్‌ను అభినందించారు.

ఈ సందర్భంగా టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ వారసత్వ పరిరక్షణ కమిటీ స్థాపించిన చాలా కొద్ది కాలంలోనే మంచి విజయాలు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఆనం కళాకేంద్రాన్ని సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులకు 10 వేల రూపాయల అద్దెకు కేటాయించడంతో పాటు సుబ్రహ్మణ్యమైదానంలో ప్రదర్శిస్తున్న చిత్రాల్లో నగర చారిత్రాక నేపథ్యంపై డాక్యుమెంటరీ ప్రదర్శించడం జరుగుతుందన్నారు. దీనితో పాటు కమిటీ ప్రతిపాదించిన 11 అంశాలకు కమీషనర్ దినేష్‌కుమార్ సానుకూల స్పందన తెలిపారని హర్షం వ్యక్తం చేసారు. దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ, నేదునూరి గంగాధరం గ్రంథాలయం, గౌతమీ గ్రంథాయాల్లో చాలా చారిత్రక సంపద, విలువైన చిత్రాలు ఉన్నాయని, వాటిని తిలకించేందుకు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాల ద్వారా రెండు బస్సులు సమకూర్చుతామని, స్కూల్ యజమాన్యాలు తమను సంప్రదిస్తే వారికి తేదీని కేటాయించడం జరుగుతుందన్నారు. ఉచితంగానే ఆ మూడు సందర్శించిన తరువాత మళ్లీ పాఠశాల వద్ద దింపుతామన్నారు. మహాశివరాత్రి పర్వదినం దగ్గర పడుతున్నందున గోదావరి స్నానఘట్టాలు శుభ్రం చేయాలని కమీషనర్‌ను కోరామన్నారు. దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీలో ప్రతీనెలా చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీస్తామన్నారు. ప్రతీ నెలా లేదా 15 రోజులకోకసారి సమీక్ష చేసుకుని ఎప్పటికప్పుడు తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ కమిటీ ముందుకు సాగుతుందన్నారు. రామారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు కృష్ణకుమార్‌కు వచ్చిన అవార్డు చాలా చిన్నదని, భవిష్యత్తులో ఇంకా పెద్ద అవార్డులు రావాలని ఆకాంక్షించారు. టీ.కే. విశ్వేశ్వరరెడ్డి సంకల్ప బలంతోనే అన్ని పనులు అనుకున్నట్టుగా, కమిటీ సభ్యులు కోరుకున్నట్టుగా జరుగుతున్నాయన్నారు. ఈ బృందానికి, సహకరిస్తున్న కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణకుమార్‌కు పౌర సన్మానం చేయాలని ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్థసారథి, కే.కే. సంజీవరావు, ఎల్.వి. ప్రసాద్, నెల్లి అప్పారావు, సిరి అప్పారావు, ఎస్.వి.వి. రెడ్డి, దేశి రెడ్డి బలరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వాడ వాడలా రథసప్తమి వేడుకలు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో హిందువులురథసప్తమి వేడుకలు వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. శుక్రవారంప్రత్యక్ష దైవం సూర్యభగవానుని జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటి వద్ద సూర్య భగవానుని ఫోటో పెట్టి పూజలు చేశారు. వేకువ జామున నిద్రలేచి ఏడు జిల్లేడు, చిక్కుడు ఆకులు తో స్నానం చేసి పెరట్లో తులసి చెట్టు కింద పేడ పిడకలతో మంట చేసి రాగి పాత్రలో పాయసం వండి చిక్కుడు ఆకులతో ఏడు గుర్రాలు వచ్చేటట్టు రథం ఏర్పర్చి చిక్కుడు ఆకుల్లో పాయసం సూర్య భగవాన్ కి నైవేద్యంగా పెట్టారు. తొలి తగ రాగి చెంబులో ఎరుపుపుష్పంవేసి సూర్య భగవాన్ కి నీరు ఆద్యం ఇస్తారు.

భవిష్యత్తు గ్యారంటీ -ఇది బాబు గ్యారంటీ

- తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి బురకా కన్నారావు
- రేఖపల్లి బూత్ ఇంచార్జీ పెందుర్తి సుదర్శన్ రావు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : భవిష్యత్ గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు, అన్నారు.శుక్రవారం ఇంటింటికి చంద్రబాబు నాయుడు భవిష్యత్ గ్యారెంటీ అనే పోగ్రాం,నిర్వహించారు.ఈ సందర్భంగా రేఖపల్లి బూత్ ఇంచార్జీ పెందుర్తి సుదర్శన రావు,మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతోఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే వారందరికీ ఒక్కరికీ సంత్సరానికి 15,000/-రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు.ప్రతీ రైతుకు ఏటా 20,000/-రూపాయలు ఇచ్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం హామీ ఇస్తుందని ఆయన చెప్పారు.ప్రతీ ఇంటికీ మంచినీటి పథకం క్రింద రక్షిత త్రాగునీరు అందిస్తామని స్పష్టంచేశారు.దీపం పేరుతో ప్రతీ ఇంటికీ ఏడాదికి ఉచితంగా3 గ్యాస్ సిలెండర్లు ఇస్తామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తారని ఆయన అన్నారు.ప్రతీ ఇంటికీ ఆన్లైన్ చేసి బాండ్ ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమంతో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సర్వే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, నియోజకవర్గ వాణిజ్య విభాగం ఇంచార్జీ బీరక సూర్యప్రకాష్ రావు, పులి సాహెబ్, తదితరులు హాజరయ్యారు.

మెరుగైన చికిత్సలకోసమే...

**- 2వ విడత ఆరోగ్య సుర

తపాలా కార్యాలయంలో రథసప్తమి వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెడ్ పోస్ట్ మాస్టర్ తిరుమలశెట్టి అమ్మిరాజు రామలక్ష్మి దంపతులు శాస్త్రోక్తంగా రుత్వీక్ పూజలు చేశారు. పోస్టల్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలను నాటి విశ్రాంత పోస్ట్‌మాన్ అప్పారావు ప్రారంభించగా నేటికి 22 ఏళ్లు అయినది. నాటి సంప్రదాయం కొనసాగించిన హెడ్ పోస్ట్‌మాస్టర్ టి.అమ్మిరాజు మరియు పోస్ట్‌మెన్స్ కె.శ్రీనివాసరావు, తోట పద్మనాభం, దేగల శ్రీనివాసరావు లను పలువురు అభినందించినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పోస్టల్ సూపరింటెండెంట్ యమ్.బ్రహ్మయ్య, అల్ ఇండియా పోస్టల్ & అర్.ఏం.ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజనల్ కార్యదర్శి తురగా సూర్యారావు, కేంద్ర ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎస్.వి.ఎస్.ఎన్.సాయిరాం మరియు పోస్టల్ ఎంప్లాయీస్ పాల్గొన్నారు.

స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో 160 కె.వి. జనరేటర్ ప్రారంభం

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో రూ.16లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన 160కెవి జనరేటర్‌ను ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ప్రారంభించారు. కార్యక్రమానికి ఇంక్యుబేషన్ సెంటర్ స్పెషల్ ఆఫీసర్ & స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొ.ఎం.రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ జనరేటర్ ఏర్పాటు వలన ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీకి నిరంతర విద్యుత్ సరఫరా ఉండేందుకు వీలు కలుగుతుందన్నారు. నమూనా పరీక్షలకు, విద్యార్థులు లేబొరేటరీలో ప్రాక్టికల్స్ చేసే సమయంలో విద్యుత్ నిలిచిపోయినా జనరేటర్ ఏర్పాటు ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. ఎల్.సుమలత, డైరెక్టర్‌లు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు అభినందించారు.

ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలను నిరసిస్తూ నిరసన ప్రదర్శన

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త పిలుపుమేరకు కొవ్వూరులో ఆయా రంగాల కార్మికులు ఉద్యోగులు తరగతుల ప్రజానీకం సమస్యలపై శుక్రవారం నాడు ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర బాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారం వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతంగా కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. భారత్ వెలిగిపోతుందంటూ అచ్చెదన్ హాయిగా విశ్వగురు ఆత్మ నిబ్బర్ భారత్ మేకింన్‌ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిందనిఅన్నారు. తాను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ఈ పది సంవత్సరాల కాలంలో నిరుద్యోగం గరిష్ట సాయికి చేరిందన్నారు అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లుతెచ్చింది అన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని సమ్మేహక్కును కాలరాస్తూ పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులు నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రపంచమంతా 8 గంటలు పని విధానాన్ని అమలు చేస్తుంటే భారత్ తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తేవాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి కార్మికుల శ్రమ దోపిడీకి గురిచేస్తుందని కనీస వేతనం 26,000 నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదన్నారు. కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు 10,000 కు పెంచడానికి సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ (ఓపిఎస్) పునరుద్ధరణకు బిజెపి వ్యతిరేఖంగా నిలిచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిదో పే కమిషన్ నియమించకుండా జాప్యం చేస్తుందని విమర్శించారు. జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య మాట్లాడుతూ మాది సంక్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ రాష్ట్రంలో 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను 12 14 మెము ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా నిలిపివేశారని తీవ్రంగా విమర్శించారు. పని ప్రదేశాల్లో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయం అందించడానికిఈ ప్రభుత్వానికి చేతులు రాలేదన్నారు. వైఎస్ఆర్ బీమా పథకం కుటుంబ సభ్యులందరికీ వర్తించక బీమా సదుపాయం ఉన్న నిబంధనలో కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తింప చేయడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో రోడ్డుపాలయ్యాయని అన్నారు. బోర్డులో కార్మికుల నిధులు మూలుగుతున్న కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయడానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటంటే ప్రశ్నించారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యాంబ మాట్లాడుతూ దేశంలో కోటి మంది కేంద్ర ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడం మా బాధ్యత కాదనట్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. తక్షణం కనీస వేతనం 26000 ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బీరారవి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మైగాపుల నాగేశ్వరరావు, మాణిక్ రెడ్డి హరిబాబు, కొమ్మన రాముడు,వీరా త్రిమూర్తులు, రంగిశెట్టి రామకృష్ణ, గోడ పట్టి శ్రీను, ఏ. శేషారావు, జట్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఉడతల సత్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూపతి రవీంద్ర, పూజారి వాసు, కళ్యాణి రాజేష్, దుర్గ ప్రసాద్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వి.శ్రీదేవి, ఏ.నరసింహంబ,చిన్న లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు శాఖ. పుల్లారావు, రైతులు,కార్మికులు పాల్గొన్నారు.

నల్లచట్టాలను ప్రతిఘటిస్తాం

- వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ఇవ్వాలి
- సి.పి.ఎం.పార్టీ

వి.ఆర్.పురం,మేజర్న్యూస్: నల్ల చట్టాలను వ్యతిరేకిస్తామని, వ్యవసాయ ఉత్పత్తులకు,కనీస మద్దతు ధర కోసం నిరంతరం సి.పి.ఎం.పార్టీ, వనిచోసుందని, సి.పి.ఎం.పార్టీ నాయకులు వూనెం,నత్యనారాయణ, సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, స్పష్టంచేశారు. శుక్రవారం,రేఖపల్లి జంక్షన్ వద్ద మతోన్మాద, ప్రజావ్యతిరేక పార్టీని ఓడించాలని, కార్మిక,కర్షకఐక్య కార్యాచరణ, వేదిక నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘంతో పాటు సి.పి.ఎం.పార్టీ,మద్దతుతో కార్మిక, గిరిజన, నాయకులు కర్షక సంఘాల నాయకులు సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, రైతు సంఘ రాష్ట్ర సభ్యులు కుంజా నాగిరెడ్డి, మాట్లాడుతూ18 నెలలపాటు దేశ రైతాంగం మొత్తం వీరోచిత పోరాటం దేశరాజధాని ఢిల్లీలో నిర్వహించిందనిగుర్తుచేశారు. రైతులు పోరాట ఫలితంగా వ్యవసాయరంగంలో తీసుకువచ్చిన మూడు నల్లచట్టాలను బిల్లు ఆమోదం పొందినా! అదేపార్లమెంట్ లో ఉపసంహరణ చేసుకునేలా రైతులు పోరాడి సాధించారని గుర్తు చేశారు. మరికొన్ని డిమాండ్ లను నేటికీ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర ప్రకటించాలనే కొన్ని డిమాండ్లు అపరిష్కృతంగానే ఉన్నాయని, వాటి అమలుకోసం, 16 న గ్రామీణబంద్,నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలుచేయాలని కోరారు. ఏడాది పాటు ఉద్యమంలో రైతు కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేయాలని, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక రంగంలో 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని బి.జె.పి, ప్రభుత్వం వచ్చిన నాటినుండి "అధికధరలు" పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకులు పెరగడంతో ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారని,వారు ఆరోపించారు. వాటిని నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చటాన్ని కార్మికసంఘాలు తిరస్కరించాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొంగ నోట్ల ముఠాకు చెక్ పెట్టిన అన్నవరం పోలీసులు

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరంలో 20 లక్షల రూపాయల నకిలీ నోట్లు మారుస్తున్న నలుగురు వ్యక్తులను అన్నవరం పోలీసులు పట్టుకున్నారు. పై పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు అన్నవరం పోలీసు నిఘా నేత్రంతో జాతీయ రహదారిపై శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం డిగ్రీ కాలేజ్ సమీపంలో నలుగురు సభ్యులతో కూడిన దొంగ నోట్ల ముఠాను అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కిషోర్ బాబు మరియు పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు పట్టుకున్న దొంగ నోట్ల ముఠాదారులపై కేసు నమోదు చేసి, వారి నుండి ఆటో, మోటార్ సైకిల్, కెమికల్స్ బాటిల్, డబ్బు కట్టలు కేసు దర్యాప్తు నిమిత్తం పోలీసువారు స్వాధీనం చేసుకున్నారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యునిగా బాలు అక్కిస

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఆల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా బాలు అక్కిస నియమితులయ్యారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ పిఓఎ యాక్ట్ కమిటీ సభ్యునిగా హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిసను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాలు అక్కిస మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారి హక్కులను కాపాడి, వారి హక్కులపై ప్రచారం చేసినందుకు ఈ నియామకం జరిగిందన్నారు. గతంలో బడుగు బలహీనవర్గాలవారి మానవ హక్కులు, న్యాయం కోసం కృషి చేసినందుకు కేంద్ర మాజీ మంత్రి ప్రముఖ న్యాయవాది శాంతిభూషన్ చేతులు మీదగా ఢిల్లీలో ప్రతిష్టాత్మకమైన ఓపిమంగా జాతీయ అవార్డు బాలు అక్కస అందుకున్నారు. ఈ కమిటీలో నియమించినందుకు జిల్లా కలెక్టర్‌కు బాలు అక్కిస కృతజ్ఞతలు తెలియజేసారు. కాగా బాలు అక్కస ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో సభ్యులుగా నియమించడంపై పలువురు అభినందనలు తెలియజేసారు.

డ్రైవర్లకు ఉరితాడు బిగించే భారత న్యాయసంహిత చట్టం సెక్షన్ 106 రద్దు చేయాలి

- సమ్మెకు సంఘీభావంగా కాకినాడలో ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల ఆందోళన

కాకినాడ, మేజర్ న్యూస్ : డ్రైవర్లకు ఉరితాడు బిగించి ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారత న్యాయసంహిత చట్టం – సెక్షన్ 16 ను రద్దు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) పిలుపుమేరకు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావంగా శుక్రవారం ఉదయం కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లో ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, ట్రాన్స్‌పోర్ట్ సిటీ కన్వీనర్ కె. సత్తిబాబు, టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షుడు వాలిశెట్టి శ్రీనివాస్ లు మాట్లాడుతూ దేశంలో సుమారు 10 కోట్ల మంది రవాణా రంగం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నామన్నారు. 1988 మోటారు వాహన చట్టాన్ని సమీక్ష చేయకుండానే, 2019లో మోటారు వాహన సవరణ చట్టం తీసుకొచ్చారని, ఆ చట్టం ఏమి ఫలితాలు సాధించినదో చెప్పకుండా తాజా చట్టం హడావుడిగా తీసుకొచ్చారని తెలిపారు. ప్రమాదాలకు డ్రైవర్లనే పూర్తిగా బాధ్యులను చేయడం చాలా దారుణమన్నారు. జైల్లో జీవితం గడపాలని ఏ డ్రైవర్ కోరుకోడన్నారు. లక్షల రూపాయలు ఫైన్ కట్టే స్తోమత ఉంటే డ్రైవర్ వృత్తిలోకి రావాల్సిన అవసరమే ఉండదని గమనించాలన్నారు. ఇప్పటికే పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు, స్పేర్ పార్ట్‌ల ధరలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ట్యాక్స్‌లు కడుతూ, ఫైనాన్స్ లు చెల్లించుకుంటూ, కుటుంబ పోషణకు నానాయాతనలు పడుతున్నామన్నారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే రవాణా రంగం డ్రైవర్స్‌కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రీన్‌టాక్స్ రద్దు చేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలు అదుపులో ఉంచాలని, రోడ్లు బాగుచేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ చెరువు సెంటర్ ఆటో డ్రైవర్స్, టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులు, లక్ష్మీగణపతి ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మోడీ ప్రజా వ్యతిరేక విధానాల నుండి దేశ ప్రజలను కాపాడండి

- భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

కాకినాడ, మేజర్ న్యూస్ : మోడీ ప్రజా వ్యతిరేక విధానాల నుండి దేశ ప్రజలను కాపాడాలని కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా భారత్ విప్లవ కమ్యూనిస్టు పార్టీ తమ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించింది. అనంతరం కాకినాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌సిపిఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రంబాల సతీష్ మాట్లాడుతూ ఒక పక్క కేరళ, తమిళనాడు, తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలు తమ ఫెడరల్ హక్కుల కోసం ఢిల్లీ బాట పట్టి ఉద్యమాలు చేస్తూ ఉంటే, మరోపక్క దేశ రైతాంగం పెద్ద ఎత్తున ఢిల్లీ పోయి మోడీని నిలదీస్తూ ఉంటే మన ఆంధ్రప్రదేశ్ అధికార పార్టీ మరియు ప్రతిపక్షాలు మోడీపై కనీసం మాట కూడా మాట్లాడటం లేదని ఇది దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అధికారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు నడుస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రజల హక్కుల కోసం కాదని భవిష్యత్తు కోసం కాదని చూస్తుంటే అర్థమవుతుందని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇచ్చే పార్టీలను ఓడించాలని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ పిలుపుని స్తుందని తెలిపారు. కాకినాడ జిల్లా కార్యదర్శి డి.నారాయణమూర్తి మాట్లాడుతూ రైతులకు తక్షణమే గిట్టుబాటు ధర కల్పించాలని, నాలుగు లేబర్ కోట్లను రద్దుచేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగుల్ని కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని, గ్రామీణ బంద్ మరియు పారిశ్రామిక బంద్ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి.మంగ, బొత్స యేసు, శివకోటి రాజు, బి.ప్రసాద్, బి.పద్మ, ఎన్.శ్రీను, బి.కొండబాబు, సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆర్.సురేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమం

- ప్రతీ మొదటి ఏడాది విద్యార్థికి 5 కుటుంబాలు మ్యాపింగ్–డా. బి.సౌభాగ్యలక్ష్మి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా లో వైద్య విధ్య అభ్యశిస్తున్న ప్రధమ సంవత్సరం ఎంబిబిఎస్ విధ్యార్థులకు సమాజ పరిచయము మరియు సమాజములో నెలకొనియున్న వివిధ ఆరోగ్య పరిస్థితులు వాటిపై ఆధారపడియున్న ఆరోగ్య అంశముల పై అవగాహన కల్పించే విధముగా జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకముల ప్రకారము స్థానిక వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సౌభాగ్య లక్ష్మి దిశా నిర్దేశం మేరకు, వైస్ ప్రిన్సిపాల్ (అకడెమిక్), డా. కె వి. శివప్రసాద్ , కమ్యూనిటీ మెడిసిన్ విభాగ అధిపతి డా. వి వి దుర్గాప్రసాద్ నేతృత్వములో ఫ్యామిలి అడాప్షన్ కార్యక్రమము నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమమును వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సౌభాగ్య లక్ష్మి లాంఛనముగా ప్రారంభించటం జరిగింది.

ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ డా. సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమము ద్వారా వైద్య విద్యార్థులు వారికి కేటాయించిన కుటుంబాలు దర్శించి వారి వద్ద నుంచి కుటుంబ, ఆహార, ఆర్థిక, ఆరోగ్య, సామాజిక స్థితిగతులను సేకరించి వారిని చైతన్యవంతులు చేసే విధముగా ప్రేరేపించాల్సి ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని అర్థంచేసుకొని పూర్తిగా అవగాహన చేసుకోవాలని వైద్య విధ్యార్థులుకు పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ (అకడెమిక్), డా. కె.వి. శివప్రసాద్ మాట్లాడుతూ విధ్యార్థులకు ఈ కార్యక్రమము ద్వారా సమాజము పరిచయము అవుతుందని ప్రజల ఆరోగ్య అవసరాలు తెలుసుకొని వారిని చైతన్యం చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమము మెడిసిన్ విభాగ అధిపతి డా. వి వి దుర్గాప్రసాద్ , సమన్వయ అధికారి డా. సురేంద్ర బాబు మాట్లాడుతూ ఈ ప్రత్యేక కార్యక్రమములో ప్రతి విధ్యార్థి పాల్గొని ప్రజలతో మమేకమై ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారికి భరోసా కల్పించాల్సి ఉంటుందన్నారు. వారి వారి ఆరోగ్య, వైద్య అవసరాలు తీర్చి దిద్దడములో తగిన సూచనలు ఇవ్వడమే కాక సమాజాన్ని అర్థం చేసుకోవటానికి వీలుగా విధ్యార్థులను టీమ్ లుగా విభజించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగినదని వివరించారు. ఈ కార్యక్రమములో అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఫణి మాధవి మాట్లాడుతూ ఇది ఒక ప్రత్యేక అవకాశముగా తీసుకొని వైద్య విద్యార్థులు పని చేయాలని తెలియజేశారు. సిస్టెంట్ ప్రొఫెసర్ డా. వి. సూర్యా రావు ఈ కార్యక్రమము విశిష్టతను వివరించినారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వి. సూర్యా రావు,.అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఫణి మాధవి , సమన్వయ అధికారి డా. సురేంద్ర బాబు , కమ్యూనిటి విభాగపు సిబ్బంది , సామాజిక శాస్త్రం లెక్చరర్స్ ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్షా 60వేల రైతుల ఆత్మహత్యలకు మోడీ విధానాలే కారణం

- మద్దతుధర చట్టంకోసమే రైతాంగ గ్రామీణ బంద్
- కనీస వేతనం 26వేలుకై పారిశ్రామిక కార్మికుల సమ్మె
- హిట్ & రన్ చట్టాన్ని రద్దుచేయాలని ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

కాకినాడ, మేజర్ న్యూస్ : సంయుక్త కిసాన్ మోర్చాలోని 550 రైతు సంఘాలు, 11 కేంద్ర కార్మిక సంఘాలు, ట్రాన్స్ పోర్ట్ యాజమాన్య, డ్రైవర్ల సంఘాలు ఉమ్మడిగా ఇచ్చిన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె, ట్రాన్స్ పోర్ట్ దేశవ్యాప్త సమ్మె పిలుపును కాకినాడ కె.ఎస్.పి.ఎల్ పోర్టును తెల్లవారుజాము 5 గంటల నుండి కేంద్ర కార్మిక సంఘాల నాయకత్వం బంద్ నిర్వహించి విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఐ.ఎన్.టి.యు.సి ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐసీసీటియు జిల్లా కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు, ఎ.ఐ.ఎఫ్.టి.యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ మోడీ హయాంలో 12 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలు మాఫీ జరిగి ప్రపంచ కుబేరుల్లో చేరుతుంటే, గిట్టుబాటు ధర లభించని రైతులు రుణాలు చెల్లించలేక 1,60,000 మంది ఆత్మహత్యలకు మోడీ విధానాలే కారణమయ్యాయని విమర్శించారు. పరిశ్రమల్లో తయారయ్యే ప్రతి సరుకుకి మాక్సిమమ్ రిటైల్ ప్రయిస్ ఎం.ఆర్.పి. ఉన్నప్పుడు, రైతులు పండించే పంటలకు మినిమం సపోర్ట్ ప్రయిస్ ఎం.ఎస్.పి. ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. 150 మంది ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి హడావిడిగా హిట్ అండ్ రన్ చట్టం చేయడంలో 60 లక్షల కోట్ల రవాణా రంగాన్ని కార్పొరేట్లు చేతిలో పెట్టే ఉద్దేశమే కనపడుతుందన్నారు. దేశంలో ఉన్న మొత్తం రహదారుల్లో రెండు శాతం మాత్రమే హైవేలుగా మార్చారని, మిగిలిన 80 శాతం రోడ్లు నేటి ఆధునిక వాహనాలకు తగ్గట్లుగా నిర్మించకుండా జరిగే ప్రమాదాలన్నింటికీ వాహన డ్రైవర్లనే బాధ్యులు ఎలా అవుతారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రహదారులపై విశ్రాంతి భవనాలు ఎక్కడ నిర్మించారో మోడియే సమాధానం చెప్పాలన్నారు. కార్మికులకు ఆసరాగా ఉండే 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు కార్పొరేట్ లాభాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికులను నయా బానిసలుగా మార్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఆటో యూనియన్ నాయకులు వర్మ, నగర అధ్యక్షులు పలివేల వీరబాబు, భారతి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ నగర కార్యదర్శి జ్యోతి, జిల్లా కోశాధికారి రమణమ్మ, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జగదీష్, సాయి కృష్ణసాయి, ఎ.ఐ.ఎఫ్.టి.యు నాయకులు చింతాడ అర్జునరావు, వల్లూరి సత్తిబాబు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు పిఎస్ నారాయణ, నగర కార్యదర్శి అన్నవరం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు, ప్రసాదు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి బోడకొండ, రామయ్య, అనీల్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు కసిరెడ్డి వీర్రాజు, ఐ.ఎఫ్.టి.యు నాయకులు మల్లాడి భైరవ స్వామి, కొప్పనాతి నరసింహ, బండారు సత్యనారాయణ, రామకృష్ణ, రాజేష్, రాఘవ, నోవాహు, అనూక్, అఖిల భారత రైతు కూలి సంఘం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

ఎలక్టరోల్ బాండ్స్ రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం

కొవ్వూరు, మేజర్న్యూస్ : ఎలక్టరోల్ బాండ్స్ రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై హర్షాన్ని వ్యక్తం చేస్తున్నట్లు మాలమహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచుడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు చరిత్రత్మకమైనదని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అందించడంలో బీజేపీ ప్రభుత్వం దాటవేస్తుందని అన్నారు. బీజేపీ ఎలాక్ట్రోల్ బాండ్స్ ద్వారా సేకరించిన సుమారు 6వేల కోట్లు రూపాయలకు లెక్కలు బహిర్గతం చెయ్యాలని డిమాండ్ చేసారు.

ప్రభుత్వానికి చెల్లించవలసిన సొమ్ము చెల్లిచకుండా